

నేడు లోక్ అదాలత్

కామారెడ్డి టౌన్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): జిల్లాలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి నాగ రాణి తెలిపారు. లోక్ అదాలత్ అనేది ఒక ప్రత్యామ్నాయ వివాద పరిష్కార పద్ధతి, సాధారణంగా కోర్టులలో కేసులు చాలా కాలం కొనసాగుతుంటాయని దీని వల్ల సమయం, డబ్బు, శ్రమను కోల్పోతామన్నారు. లోక్ అదాలత్‌లో అయితే వివాదాలు పరిష్కరించబడుతాయని తెలిపారు. సివిల్ కేసులు, సొసైటీ వివాదాలు ఇరుపక్షాల సమ్మతితో కేసులు పరిష్కరించబడుతాయని తెలిపారు. జిల్లాలో మొత్తం 8 కోర్టులలో లోక్‌అదాలత్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

అట్టహాసంగా ప్రారంభమైన సైన్స్ ఫెయిర్

కామారెడ్డి టౌన్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో నిర్వహించే విజ్ఞాన మేళ (సైన్స్ ఫెయిర్)ను శుక్రవారం ప్రముఖ సైంటిస్ట్ పైడి ఎల్లా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్ అంటే పంచభూతాలతో సమానమని తెలిపారు. ఈ సృష్టిలో అతి ముఖ్యమైనది జీవమని తెలిపారు. ఈ జీవమనేది ఒకే కణంతో ఏర్పడిందని తెలిపారు. సైన్స్ అంటే సృజనాత్మకత అని చదువుల్లో వెనుక బడిన థామస్ అల్వా ఎడిసన్ లాంటివారు బల్బును కనుకొన్నారని తెలిపారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల ప్రదర్శనలు సందర్శించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాలోని 303 ప్రదర్శనలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షుడు శ్యాంసుందర్, పాఠశాల ఉపాధ్యక్షుడు గంగారెడ్డి, ప్రాంత శిక్షణ ప్రముఖ్ కృష్ణమాచార్యులు, కొండా సుజాత, అర సుమారెడ్డి, శంకర్, రాజారెడ్డి, చారి, రణజిత మోహన్, భాస్కర్‌రావు, సిరిగాధ శంకర్, నాగభూషణం, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



సైన్స్‌ఫెయిర్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

కౌలాస్ నాలా గేట్ల ఎత్తివేత

జుక్కల్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): జుక్కల్ మండలంలోని కౌలాస్‌నాలా ప్రాజెక్టు గేట్లు ఎత్తి నీళ్ల దిగువకు వదిలినట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. కర్ణాటక రాష్ట్రంలో భారీ వర్షాలు కురవడంతో కౌలాస్ ప్రాజెక్టు నీళ్లతో నిండుకుండలా మారింది. ప్రాజెక్టు రెండు గేట్లు ఎత్తి 2180 క్యూసెక్కుల నీరు దిగువకు వదిలినట్లు అధికారులు తెలిపారు. కౌలాస్‌నాలా వాగుల పక్కన ఉన్న గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అదేవిధంగా పశువులను వాగుల వెంబడి మేతకు తీసుక వెళ్లవద్దని ఆయన అన్నారు. ఇకముందు భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు తెలిపారు.



కౌలాస్‌నాలా ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో ఎగిసి పడుతున్న నీరు

ముఖాముఖి



యూరియా కొరత లేకుండా చూస్తున్నాం

- జిల్లా వ్యవసాయశాఖ అధికారి మోహన్‌రెడ్డి

ప్ర: జిల్లాలో యూరియా కొరత ఎందుకు ఏర్పడుతుంది?

జ: జిల్లాలో ఎక్కడా కూడా యూరియా కొరత లేదు. ఎప్పటికప్పుడు స్టాక్ వచ్చిన కొద్ది రైతులకు సరఫరా చేస్తున్నాం. పుకారుల వల్లే రైతులు యూరియా కోసం సొసైటీల వద్ద బారులు తీరున్నారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా యూరియాను అందిస్తున్నాం.

ప్ర: వర్షాకాలంలో ఎంత యూరియా రావాల్సి ఉంటుంది?

జ: జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ డివిజన్ల పరిధిలో వర్షాకాల సీజన్‌కు 49వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటుంది.

ప్ర: ఇప్పటి వరకు ఎంత వచ్చింది. ఎంత సరఫరా చేశారు. ప్రస్తుతం ఎంతా ఉంది?

జ: ఇప్పటి వరకు 45,500ల మెట్రిక్ టన్నుల యూరియా వచ్చింది. ఇప్పటికే రైతులకు సరఫరా చేశాం. రెండు రోజుల క్రితం వెయ్యి మెట్రిక్ టన్నుల యూరియా వస్తే వచ్చింది వచ్చినట్లే రైతులకు అందిస్తున్నాం. ప్రస్తుతం 450 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ ఉంది. మరో500ల మెట్రిక్ టన్నుల యూరియా రానుంది.

ప్ర: యూరియా పంపిణీ ఎక్కడ చేపడుతున్నారు?

జ: యూరియాకు డిమాండ్ నెలకొంటున్న సందర్భంలో రైతులకు ఇబ్బందులు కలుగకుండా జిల్లాలోని 113 సొసైటీలతో పాటు రైతు వేదికల్లోనూ అందజేస్తున్నాం. రైతులు మోతాదుకు మించి యూరియాను వాడుతుండడంతో ఇబ్బందులు తలెత్తున్నాయి. ఒకేసారి రైతులు యూరియా కోసం వస్తుండడంతో పంపిణీలో కాస్త ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అయినప్పటికీ కొరత రాకుండా చూస్తున్నాం.

ప్ర: జిల్లాలో వరదల వల్ల ఎంతమేర పంటలు దెబ్బతిన్నాయి. ఎంత మంది రైతులకు నష్టం చేకూరింది?

జ: వరదలతో జిల్లా వ్యాప్తంగా 24,809 మంది రైతులకు సంబంధించిన 25,973 ఎకరాల్లో పంటలకు తీవ్ర నష్టం వాటిలింది. 13,036 మంది రైతులకు చెందిన 670 ఎకరాల వరి పంట పొలాల్లో ఇసుకమేటలు వేశాయి. ఇంకా సర్వే చేపడుతున్నాం.

- కామారెడ్డి (ఆంధ్రజ్యోతి)

కామారెడ్డిలో వరదలతో పంట పొలాల్లో తేలిన ఇసుక మేటలు



పంట నష్టం లెక్క తేలింది

- జిల్లా వ్యాప్తంగా 24,473 ఎకరాల్లో తీవ్రంగా దెబ్బతిన్న పంటలు
- 24,809 మంది రైతులకు వాటిల్లిన నష్టం
- నాగిరెడ్డిపేటలో 2,665 ఎకరాల్లో ఎక్కువగా నష్టం
- 669 ఎకరాల్లో ఇసుక మేటలు వెలిశాయి
- పంట నష్టానికి రూ.25.97 కోట్లు అవసరం
- ఎకరాన రూ.10వేల నష్ట పరిహారం ప్రకటించిన ప్రభుత్వం

కామారెడ్డి, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఇటీవల వరదలు అన్ని వర్గాల ప్రజలను అతలాకుతలం చేశాయి. ప్రధానంగా ప్రభుత్వ ఆస్తులతో పాటు రైతుల పంటలకు తీవ్ర నష్టం చేకూర్చాయి. ఇప్పటికే పంట నష్టంపై సీఎం రేవంత్‌రెడ్డి పలువురు మంత్రులు జిల్లాలో పర్యటించి నివేదికను సమర్పించాలని అధికార యంత్రాంగానికి దిశా నిర్దేశం చేశారు. వరదల వల్ల వాటిల్లిన నష్టాన్ని పూడ్చేందుకు యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టేందుకు ప్రభుత్వం రూ.20 కోట్ల నిధులను జిల్లాకు మంజూరు చేసింది. దెబ్బతిన్న రోడ్లను అధికారులు మరమ్మతులు చేపడుతున్నారు. ఇక పంట నష్టం లెక్కలను వ్యవసాయశాఖ సైతం తేల్చేసింది. సుదీర్ఘంగా 10 రోజుల పాటు క్షేత్రస్థాయిలో సర్వే చేసి వరదలతో తీవ్రంగా దెబ్బతిన్న పంటలను గుర్తించారు. జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ డివిజన్‌ల పరిధిలో 24,809 మంది రైతులకు సంబంధించి 24,473 ఎకరాలలో పంటలు తీవ్రంగా దెబ్బతిని నష్టం వాటిల్లినట్లు అధికారులు నివేదికను తయారు చేశారు. ఎక్కువగా నాగిరెడ్డిపేట మండలంలో 2,665 ఎకరాలలో పంటలకు నష్టం వాటిల్లింది. 669 ఎకరాలలో ఇసుక మేటలు వెలిసినట్లు గుర్తించారు. ఈ నివేదికను ప్రభుత్వానికి వ్యవసాయ శాఖ నివేదించింది.

మండలాలు, గ్రామాల వారీగా పంట నష్టం వివరాలు

మండలం	గ్రామాలు	రైతులు	ఎకరాలు
బాన్సువాడ	8	217	200
బీర్కూర్	7	132	134
నస్రూల్లాబాద్	11	118	94
బిచ్కుంద	24	2062	2551
నిజాంసాగర్	12	649	820
పిట్లం	17	514	521
జుక్కల్	26	1241	1514
పెద్దకొడప్‌గల్	5	135	90
మద్నూర్	16	1456	2023
డోంగ్లి	10	1652	1738
మహమ్మద్‌నగర్	16	374	394
కామారెడ్డి	24	1515	1252
మాచారెడ్డి	11	205	257
పాల్వంచ	12	831	886
రాజంపేట	12	2101	1581
దోమకొండ	14	669	753
బీబీపేట	11	684	788
భిక్కనూరు	18	1326	1254
ఎల్లారెడ్డి	19	1384	694
గాంధారి	38	1085	1033
లింగంపేట	25	1336	1009
నాగిరెడ్డిపేట	29	2389	2665
రామారెడ్డి	11	576	446
సదాశివనగర్	20	518	316
తాడ్వాయి	23	1640	1416



నేల కొరిగిన వరి పైరు



నీట మునిగిన సోయా పంట

రూ.25.97 కోట్లు నష్ట పరిహారం అవసరం

వరదల వల్ల జిల్లా రైతులు కుదేలయ్యారు. వేల ఎకరాలలోనే పంటలకు (మిగతా 6వ పేజీలో)



కళాశాలలోని వసతులు, ల్యాబ్‌లు, సిబ్బందిపై ఆరా తీస్తున్న మంత్రి

డెయిరీ కళాశాలలో పీజీ కోర్సులకు కృషి

కామారెడ్డి టౌన్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రంలోని డెయిరీ కళాశాలను రాష్ట్ర పశు సంవర్ధకశాఖ మంత్రి వాకిటి శ్రీహరి శుక్రవారం పరిశీలించారు. నిజామాబాద్‌లో ఓ కార్యక్రమంలో హాజరైన ఆయన తిరుగు ప్రయాణంలో ఆకస్మికంగా కళాశాలను తనిఖీ చేశారు. డెయిరీ కళాశాల భవనాన్ని, ల్యాబ్‌లను పరిశీలించారు. కళాశాల అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన పలు చర్యలపై అధికారులతో చర్చించారు. సిబ్బంది ఎంత మంది ఉన్నారు. ఉన్నవారితో బోధన ఎలా సాగుతుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది కొరత, కావాల్సిన మౌలిక వసతులపై నివేదిక తయారు చేయాలని సిబ్బందికి సూచించారు. కళాశాలకు పీజీ కోర్సులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. కళాశాల చుట్టు ప్రహరీ కూడా నిర్మించేందుకు తగిన నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ డెయిరీ డెవలప్‌మెంట్ చైర్మన్ అమిత్ రెడ్డి, కళాశాల అసోసియేట్ డీన్ సురేష్‌రాథోడ్, కళాశాల అధ్యాపకుడు సురేష్‌రాథోడ్, ఉమాపతి, స్వర్ణలత, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి ప్రభుత్వ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

ఎల్లారెడ్డి, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి పట్టణం కేంద్రంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఈ. లక్ష్మీనారాయణ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం బీఏ, బీకాం కోర్సుల్లో చేరడానికి రాష్ట్ర ఉన్నత ఉన్నత విద్యా మండలి 'దోస్త్'కు సంబంధం లేకుండా స్పాట్ అడ్మిషన్లకు ప్రత్యేక అనుమతి నిచ్చిందన్నారు. ఇంటర్ పాసైన విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు జిరాక్స్ కాపీలతో ఈనెల 15, 16వ తేదీల్లో కళాశాలలో హాజరు కావాలని సూచించారు. ఇంటర్ టీసీ, ఇంటర్ మెమో, ఎస్సెస్సీ మెమో, బోనాఫైడ్ సర్టిఫికెట్లు, ఆదాయ, కుల ధ్రువ పత్రాలు, ఆధార్ కార్డు, రెండు ఫొటోలతో కళాశాలలో డైరెక్ట్ హాజరై అడ్మిషన్ తీసుకోవచ్చని పేర్కొన్నారు. ఎల్లారెడ్డి ప్రాంత విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

ప్రీ ప్రైమరీ పాఠశాల ప్రారంభం

రామారెడ్డి, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మద్దికుంట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ప్రీ ప్రైమరీ పాఠశాలను ప్రారంభించినట్లు మండల విద్యాశాఖ అధికారి నిట్టూరి ఆనంద్‌రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన సక్రమంగా నిర్వహించి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని పలు సలహాలు, సూచనలు, పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజన్న, ఉపాధ్యాయులు శ్రీకాంత్, తిరుపతి రెడ్డి, వీడీసీ అధ్యక్షుడు రాజు తదితరులు పాల్గొన్నారు.



పాల్వంచలో మాట్లాడుతున్న షబ్బీర్‌అలీ

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క
- వరదలపై ఎమ్మెల్యే వ్యాఖ్యలు అర్థరహితం
- పాల్వంచ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో షబ్బీర్‌అలీ

పాల్వంచ, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. శుక్రవారం పాల్వంచ మండల కేంద్రంలోని ఆర్‌ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన పాల్వంచ మండల స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న సీతక్క కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ ప్రాజెక్టుల పేరుతో ఎంత సంపాదించారో బావ, మరదళ్ల మధ్య జరుగుతున్న పరిణామాలే ఇందుకు నిదర్శనమని ఎద్దేవా చేశారు. నిరుద్యోగుల సమస్యలను పక్కన పెట్టి అన్నిరంగాల్లో అవినీతి చేసి లక్షల కోట్లు సంపాదించారన్నారు. ఇలాంటి బీఆర్‌ఎస్ వందేళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేశామని, యూరియా అందించడం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బాధ్యత అయినా రైతులందరికీ సరిపడా యూరియా అందేలా కృషి చేస్తున్నామన్నారు.

కామారెడ్డి అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం : షబ్బీర్‌అలీ

రాష్ట్రంలో అధికారంలో ఉండి కామారెడ్డిలో కాంగ్రెస్ ఓటమి చెందినప్పటికీ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నానని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ అన్నారు. పాల్వంచ సభలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి కొడంగల్‌తో సమానంగా కామారెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని మాట ఇచ్చారని తెలిపారు. మొన్న (మిగతా 6వ పేజీలో)

బీసీ రిజర్వేషన్ విజయోత్సవ బహిరంగ సభ వాయిదా

- భారీ వర్షాల కారణంగా సభ తాత్కాలికంగా వాయిదా
- త్వరలోనే సభ తేదీని ప్రకటిస్తాం : మంత్రి సీతక్క

కామారెడ్డి, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసుకువచ్చిన విషయం తెలిసిందే. అయితే ఈ నెల 15న కామారెడ్డిలో బీసీ రిజర్వేషన్ విజయోత్సవ బహిరంగం సభను నిర్వహించాలని కాంగ్రెస్ భావించింది. ఇందుకోసం కామారెడ్డిలో సభ ఏర్పాట్లను చేపడుతూ వచ్చింది. ఇటీవల ఐదుగురు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి నేతృత్వంలో కామారెడ్డిలో ఉమ్మడి నిజామాబాద్ ముఖ్యనేతల సన్నాహక సమావేశం నిర్వహించారు. అదే విధంగా సభ విజయవంతం చేసేందుకు, లక్షలాది జనాన్ని సమీకరించేందుకు ఐదుగురు మంత్రులను ఉమ్మడి నిజామాబాద్, మెదక్, కరీంనగర్ జిల్లాలోని ఆయా నియోజకవర్గాలకు ఇన్‌చార్జీలుగా నియమించడంతో పాటు 15 మంది ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లను కో-ఆర్డినేటర్లుగా కమిటీలను ఏర్పాటు చేశారు. నియోజకవర్గాల వారీగా మంత్రుల ఆధ్వర్యంలో కార్యకర్తలతో సన్నాహక సమావేశాలు నిర్వహిస్తూ వచ్చారు. అయితే భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సభకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటుందని తాత్కాలికంగా సభను వాయిదా వేయాల్సింది టీపీసీసీ నిర్ణయించింది. దీంతో రెండు రోజులుగా సభ ఏర్పాట్ల నిమితం కామారెడ్డిలోనే మంత్రి సీతక్క మకాం వేసి కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తూ వచ్చారు. శుక్రవారం సైతం మంత్రి కామారెడ్డిలోని సభా వేదిక మైదానాన్ని షబ్బీర్‌అలీతో కలిసి పరిశీలించారు. అనంతరం మాచారెడ్డి, పాల్వంచ మండలాల్లో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో బీసీ రిజర్వేషన్‌ల సభను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. సభ నిర్వహణ పై త్వరలోనే తేదీని ప్రకటిస్తామన్నారు. భారీ వర్షాలు కురుస్తున్నందున సభకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలుగవద్దనే ముందస్తు చర్యల్లో భాగంగా సభను వాయిదా వేస్తున్నామన్నారు.



కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానాన్ని పరిశీలిస్తున్న మంత్రి సీతక్క, షబ్బీర్‌అలీ

ప్రభుత్వంపై బీఆర్‌ఎస్ విష ప్రచారం : మంత్రి సీతక్క

బీఆర్‌ఎస్ పది సంవత్సరాల పాలనలో ఉద్యోగాల కోసం నోటిఫికేషన్ ఇచ్చి పక్కన పెట్టిందే తప్ప నియామకాలు చేపట్టలేదని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క మండిపడ్డారు. గ్రూప్-1 నియామకంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. కాంగ్రెస్ (మిగతా 6వ పేజీలో)

బాల్య వివాహాల నిర్మూలనకు నడుం బిగించాలి

- ఎన్జీవో సంస్థ కో ఆర్డినేటర్ గిరిజ

భిక్కనూరు, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని సాధన ఎన్జీవో సంస్థ కో ఆర్డినేటర్ గిరిజ అన్నారు. శుక్రవారం బాల్య వివాహాలతో కలిగే నష్టాలను ముద్రించిన గోడ ప్రతులను, కరపత్రాలను ఆలయ ఈవో శ్రీధర్, కొడగండ్ల రామగిరి శర్మతో కలిసి సంస్థ ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధన ఎన్జీవో ఆధ్వర్యంలో జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ప్రత్యేక కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం బాల్య వివాహాల నిర్మూలకు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు సిద్ధగిరి శర్మ, సిద్ధేశ్వర్, రాజేశ్వర శర్మ, సిబ్బంది నారాయణ, సత్యనారాయణ, వెంకటేశం, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



సిద్ధరామేశ్వర ఆలయంలో ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం



ప్రాజెక్టు నాలుగు గేట్లను ఎత్తి మంజీరాలోకి నీటిని వదులుతున్న దృశ్యం

నిజాంసాగర్‌లోకి 11,282 క్యూసెక్కుల వరద రాక

- ప్రాజెక్టు నాలుగు వరద గేట్ల ద్వారా నీటి విడుదల

నిజాంసాగర్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): నిజాంసాగర్ ప్రాజెక్టులోనికి ఎగువ ప్రాంతం నుంచి 11,288 క్యూసెక్కుల వరద వస్తుండటంతో శుక్రవారం నాలుగు గేట్ల ద్వారా దిగువ మంజీరాకు 21,988 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం 1405 అడుగుల నీటి మట్టానికి గాను 1404.82 అడుగుల నీటి మట్టానికి నిలువ చేస్తున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులో 17.802 టీఎంసీల సామర్థ్యాన్ని 17.288 సామర్థ్యాన్ని నిలువ ఉంచుతూ ఎగువ మంజీరా నుంచి వచ్చే వరద నీటిని దిగువ మంజీరాకు విడుదల చేస్తున్నారు. శుక్రవారం తెల్లవారుజామున అధికారులు నాలుగు గేట్ల ద్వారా నీటిని విడుదల చేస్తున్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టు నీటి విడుదల తిలకించేందుకు ఉమ్మడి జిల్లా నుంచే కాకుండా మెదక్, సంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలతో పాటు పక్క రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్ర సరిహద్దుల నుంచి సందర్శకులు వస్తూనే ఉన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టు నిండు జలాలతో కలకలాడుతూనే ఉంది. నిజాంసాగర్ ప్రాజెక్టు అంతర్భాగంలో ఉన్న ఛత్రీనౌక బంగ్లా నిండు జలాల మధ్యన తొనికిసలాడుతూ ఉండడంతో సందర్శకులు కేరింతలు వేస్తూ దిగివకు వెళ్లే నీటిని ఆస్వాదిస్తున్నారు. ఎగువ ప్రాంతంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో నిజాంసాగర్ ప్రాజెక్టులోనికి మరింత భారీ వరద నీరు వచ్చే అవకాశం ఉందని ఇరిగేషన్ అధికారులు భావిస్తున్నారు.

బకాయి వేతనాలను చెల్లించాలి

» పారిశుధ్య కార్మికుల, ఉద్యోగుల ర్యాలీ

కమ్మర్‌పల్లి, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): బకాయిలు వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ మండల పరిధిలోని గ్రామ పంచాయతీ కార్మికులు శుక్రవారం టీయూసీఐ ఆధ్వర్యంలో కార్మికులు ర్యాలీ చేపట్టారు. అనంతరం మండల ఎంపీడీవో ఎంపీవోలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేస్తామన్న హామీని అమలు చేయాలని, మల్టీపర్పస్ విధానం జీవో51ని రద్దుచేసి జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో టీయూసీఐ జిల్లాకార్యదర్శి సత్తెక్క, సీపీఐఎంఎల్ మాస్‌లైన్ నాయకుడు అశోక్, రామాంజనేయులు, రాజేందర్, శిరీషా, కార్మికులు, సిబ్బంది ఉన్నారు.

'రోడ్లకు మరమ్మతులు చేయించండి'

జక్రాన్‌పల్లి, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): జక్రాన్‌పల్లిలోని ఆదర్శ కస్తూర్బా బాలికల గాంధీ పాఠశాలలకు వెళ్లే బీటీరోడ్డు అధ్వానంగా మారిందని, ఈ రోడ్డుకు మరమ్మతులు చేయించాలని వైఎస్‌ఆర్ కాలనీవాసులు అధికారులను కోరారు. వైఎస్‌ఆర్ కాలనీలో డ్రైనేజీలు, సీసీ రోడ్లు నిర్మించాలని శుక్రవారం జక్రాన్‌పల్లి ఎంపీడీవో సతీష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వైఎస్‌ఆర్ కాలనీసభ్యులు సత్యనారాయణ, శ్రీకాంత్, రవి, వేణుపటేల్, సాయిరాం, గంగాధర్, షకీల్ పాల్గొన్నారు.

గేదెల షెడ్లను పర్యవేక్షించిన అధికారులు

వేల్పూర్, సెప్టెంబరు12(ఆంధ్రజ్యోతి): మండలంలోని పచ్చల నడ్కుడ గ్రామంలో పలువురికి మంజూరైన గేదెల షెడ్లను ఎంపీడీవో బాలకిషన్, ఈజీఎఫ్ ఏపీవో అశోక్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బాలకిషన్, ఏపీవో అశోక్, స్థానిక జీపీ కార్యదర్శి నవనీత, వీఏ స్వప్న, అనిత, స్థానిక కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు మోహన్, తదితరులున్నారు.

బాల్కొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

ముప్కాల్, సెప్టెంబరు12 (ఆంధ్రజ్యోతి): బాల్కొండ మండల కేంద్రంలోని డిగ్రీ కళాశాలలో బీఏ, బీకాం, బీఎస్సీ గ్రూప్‌లలో స్పాట్ అడ్మిషన్లకు ఈనెల 16, 17 తేదీల్లో నిర్వహించనున్నట్లు కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వేణుప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు.

ఓపెన్ స్కూల్‌లో ప్రవేశాలు

ముప్కాల్, సెప్టెంబరు12 (ఆంధ్రజ్యోతి): మధ్యలో చదువు మానేసిన విద్యార్థులు పది, ఇంటర్‌లో ప్రవేశాలు పొందవచ్చని ఎంఈవో బట్టు రాజేశ్వర్ తెలిపారు. 14ఏళ్లు నిండినవారు ఓపెన్ స్కూల్‌లో ఈనెల 17వ తేదీలోగా ఫీజు చెల్లించాలని తెలిపారు.

అర్బన్ మండల పాఠశాలల క్రీడలు వాయిదా

ఆర్మూర్, సెప్టెంబరు12 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణంలో నిర్వహిస్తున్న అర్బన్ మండల క్రీడలను వాయిదా వేసినట్లు ఎంఈవో రాజ్‌గంగారాం తెలిపారు. వచ్చేవారంలో నిర్వహిస్తామని పేర్కొన్నారు.

రెండోసారి ఓవరాల్ చాంపియన్‌షిప్ చౌట్‌పల్లి విద్యార్థులకే



ఓవరాల్ చాంపిన్ షీల్డ్ అందుకుంటున్న చౌట్‌పల్లి క్రీడాకారులు

కమ్మర్‌పల్లి, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అమీర్‌నగర్‌లో నిర్వహించిన 69వ మండల అంతర్ పాఠశాలల క్రీడోత్సవాల్లో చౌట్‌పల్లి ఉన్నత పాఠశాల అన్ని ఈవెంట్లలో ప్రతిభను కనబర్చి ఓవరాల్ చాంపియన్‌షిప్ కైవసం చేసుకుంది. గత ఏడాది సైతం 68వ మండలస్థాయి క్రీడాపోటీల్లో ఓవరాల్ చాంపియన్‌గా నిలిచింది. మూడురోజులపాటు జరిగిన పోటీల్లో వాలీబాల్ అండర్-17 బాలుర విభాగంలో విన్నర్, అండర్-17 బాలుర కబడ్డీలో విన్నర్, అండర్-14 బాయ్స్ ఖోఖో విభాగంలో విన్నర్, అండర్ 17 బాలికల విభాగంలో వాలీబాల్‌లో రన్నర్, అండర్-14 కబడ్డీ బాలుర విభాగంలో రన్నర్, అండర్-14 కబడ్డీ బాలికల విభాగంలో రన్నర్, అండర్-17 ఖోఖో విభాగంలో మూడోస్థానం, మార్చ్‌ఫాస్ట్‌తో కలిపి మొత్తం 8 షీల్డుతో ఓవరాల్ చాంపియన్‌షిప్ దక్కించుకున్నారు. పాఠశాల హెచ్‌ఎంలు, ఎంఈవో ఆంధ్రయ్య పీటీని క్రీడాకారులను, పీఈటీ నగేష్‌ను అభినందించారు. మండలస్థాయి అంతర్‌పాఠశాలల క్రీడోత్సవాల్లో ప్రైవేటు పాఠశాలల విభాగంలో కమ్మర్‌పల్లి మండలకేంద్రంలోని విజ్ఞానజ్యోతి పాఠశాల క్రీడాకారులు 6 షీల్డులతో రెండో చాంపియన్‌షిప్ దక్కించుకున్నారు. జూనియర్‌గర్ల్స్ వాలీబాల్ ప్రథమ, సబ్‌జూనియర్ గర్ల్స్ వాలీబాల్ ప్రథమ, సబ్ జూనియర్ బాయ్స్ వాలీబాల్ ప్రథమ, సబ్‌జూనియర్ గర్ల్స్ ప్రథమ, జూనియర్ బాయ్స్ వాలీబాల్ ప్రథమ స్థానంతో పాటు ప్రైవేట్ పాఠశాల విభాగంలో మార్చ్‌ఫాస్ట్ కలిపి మొత్తం ఆరు షీల్డులు సాధించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ గుండోజి దేవేందర్, హెచ్‌ఎంలు సౌమ్య, పీఈటీలు బాలుకుమార్‌ను అభినందించారు.

షెడ్డు నిర్మాణానికి భూమిపూజ

డొంకేశ్వర్, సెప్టెంబరు12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సిర్పూర్ గ్రామంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో రేకుల షెడ్డు నిర్మాణానికి బీజేపీ నాయకులు శుక్రవారం భూమి పూజచేశారు. ఎంపీ ధర్మపురి అర్వింద్ నిధుల నుంచి షెడ్డు నిర్మాణానికి రూ.2.5లక్షలు మంజూరైనట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మగ్గిడి చిన్నారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు పోతుగంటి సురేందర్, సీనియర్ నాయకులు మరంపల్లి గంగాధర్, మధుసూదన్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

నవీపేట ఆర్‌ఐగా సాయిలు బాధ్యతల స్వీకరణ

నవీపేట, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): మండల ఆర్‌ఐగా సాయిలు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. నిజామాబాద్ ఎంఎల్‌ఎస్ పాయింట్ ఇన్‌చార్జిగా పనిచేసిన సాయిలు నవీపేట మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీపై వచ్చారు. అలాగే నవీపేట ఇన్‌చార్జి మండల సర్వేయర్‌గా శ్రావణ్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. శ్రావణ్‌కుమార్ ప్రస్తుతం సాలూర మండల సర్వేయర్‌గా పనిచేస్తున్నారు.

సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగిస్తాం

» సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు



ఏచూరి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు

బోధన్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగిస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు అన్నారు. బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు మాట్లాడుతూ సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగిస్తామన్నారు. విద్యార్థి దశ నుంచి ఏచూరి సీపీఎం అఖిల భారత కార్యదర్శి వరకు కార్మికవర్గ రాజ్యం ఏర్పాటు కోసం నిరంతరం పరితపించిన వ్యక్తి సీతారాం ఏచూరి అని, మతోన్మాదానికి వ్యతిరేకంగా అవిరామంగా కృషిచేశారని ఆయన సేవలను కొనియాడారు. అనేక కార్మిక, ప్రజా ఉద్యమాలను నిర్మించడంతో పాటు ప్రజా హక్కుల కోసం ప్రపంచ కమ్యూనిస్టులను ఐక్యం చేయడంలో విశిష్ట కృషిచేశారని ఫలితంగా ఆయనకు విదేశాంగ వ్యవహారాల్లో విశిష్ట పాత్ర పోషించారని తెలిపారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతీఒక్కరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు నూర్జహాన్, శంకర్ గౌడ్, గంగాధరప్ప, ఏశాల గంగాధర్, నన్నేసాబ్, పోశెట్టి, రాములు, శ్రీకాంత్, ఎండీ ఖాన్, సీపీఎం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దేవాదాయ శాఖ మంత్రిని కలిసిన పడకల్ గ్రామస్థులు



'మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్థులు

జక్రాన్‌పల్లి,సెప్టెంబరు12 (ఆంధ్రజ్యోతి): దేవాదాయశాఖ మంత్రి కొండ సురేఖాను పడకల్ గ్రామస్థులు, వేంకటేశ్వర స్వామి ఆలయకమిటీ సభ్యులు, పడకల్ గ్రామస్థులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లో మంత్రి కొండా సురేఖాను కలిసి దేవాలయానికి గుడి గోపురం గురించి మంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు. మంత్రిని కలిసివారిలో బోండ్ల అరుణ్ కుమార్, పడకల్ గ్రామస్థులు ఉన్నారు.

'మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుంది'

బోధన్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): రోడ్డుప్రమాదంలో మృతిచెందిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్ అన్నారు. బికనెల్లి గ్రామస్థులు బాలాజీ, యాదు మృతిచెందిన ఘటనను ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని, ప్రభుత్వంతో మాట్లాడి మృతుల కుటుంబాలను అన్నివిధాల ఆదుకుంటుందని పేర్కొన్నారు. ఆయనవెంట బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్, వైస్ చైర్మన్ వసంత్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంజీవ్‌రెడ్డి ఉన్నారు.

యూరియాను అందుబాటులో ఉంచాలి

నవీపేట,సెప్టెంబరు12(ఆంధ్రజ్యోతి): నవీపేట సొసైటీలో యూరియాను అందుబాటులో ఉంచాలని కోరుతూ ఏఐకేఎస్ నాయకులు శుక్రవారం తహసీల్దార్ వెంకట రమణకు వినతిపత్రం అందజేశారు. ఐదు రోజులుగా సొసైటీలో యూరియా అందుబాటులో లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఐకేఎస్ జిల్లాఉపాధ్యక్షుడు దేవేందర్‌సింగ్, నాయకులు ఉన్నారు.

యంచలో సామూహిక పితృ తర్పణాలు

నవీపేట, సెప్టెంబరు12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని యంచలో శుక్రవారం సామూహిక పితృ తర్పణాలు నిర్వహించారు. స్థానిక శ్రీ ఓం జగదాద్రి ఆలయంలో పితృపక్షం, భరణి నక్షత్రాన్ని పురస్కరించుకుని సామూహిక పితృ తర్పణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

లింగాపూర్ గ్రామాభివృద్ధి కమిటీ ఎన్నిక

నవీపేట, సెప్టెంబరు12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లింగాపూర్ గ్రామాభివృద్ధి కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బత్తూరు సాయిలు, ఉపాధ్యక్షులుగా బోయిడి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా కరిపె మురళి, కార్యదర్శిగా ఎం.హరీష్, సభ్యులుగా కిష్టన్న, సాయిలు, పోశన్న, రాజు, ఎల్లప్ప ఎన్నికయ్యారు.

డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారులను గుర్తించాలి

కోటగిరి, సెప్టెంబరు12 (ఆంధ్రజ్యోతి): డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేయాలని మండల ఎంపీడీవో చందర్ సూచించారు. కోటగిరి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో పారిశుధ్య సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో కోటగిరి ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఎంపీవో క్యాకప్ప, ఏపీవో గంగారాం తదితరులున్నారు.

క్రైం సమాచారం

కిరాణా దుకాణంలో అగ్నిప్రమాదం

మద్నూర్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలోగల ఓ హోల్‌సేల్ కిరాణా దుకాణంలో శుక్రవారం ఉదయం అగ్నిప్రమాదం సంభవించింది. షార్ట్ సర్క్యూట్‌తో ప్లాస్టిక్ వస్తువులకు నిప్పంటుకొని వస్తువులు కాలిపోయాయి. అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. స్థానికులు ఇంట్లో నుంచి బయటికి పరుగులు తీశారు. వెంటనే మద్నూర్ అగ్నిమాపక అధికారులకు సిబ్బందికి సమాచారం అందించడంతో సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకొని మంటలను ఆర్పింది. ప్రమాదంలో రూ.4.5లక్షల ఆస్తినష్టం జరిగినట్లు బాధితుడు రాకేష్ పోలీసులకు ఫిర్యాదుచేశారు. ప్రమాదాన్ని నివారించడానికి అగ్నిమాపక సిబ్బంది నర్సింలు, హరీష్, రాణా ప్రతాప్, రాజు, దిగంబర్ మద్నూర్ ఎస్సై విజయకొండ సిబ్బంది పాల్గొన్నారు.

లైంగిక వేధింపుల కేసులో వ్యక్తికి మూడేళ్ల జైలు

నిజామాబాద్‌లీగల్, సెప్టంబరు13 (ఆంధ్రజ్యోతి): ఓ మహిళపై లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తికి మూడేళ్ల కఠిన జైలుశిక్ష విధిస్తూ అదనపు జిల్లా సెషన్స్ అధికారి హరీష శుక్రవారం తీర్పు ఇచ్చారు. 14 ఏప్రిల్ 2023న ఓ మహిళపై రెంజల్ మండల కేంద్రంలో నివసించే గైని కిరణ్ లైంగిక వేధించాడని రెంజల్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. కోర్టులో పీపీ వసంత్ వాదించగా అభియోగాలు విచారణలో రుజువుకావడంతో కిరణ్‌కు మూడేళ్ల కఠిన జైలుశిక్షతోపాటు బాధితుల పరిహారం కింద రూ.50వేల పరిహారం అందజేయాలని జిల్లా న్యాయసేవ అధికార సంస్థకు న్యాయాధికారి హరీష సిఫార్సు చేశారు.

రోడ్డు ప్రమాద ఘటనలో అధికారులపై కేసు

బోధన్, సెప్టెంబరు12 (ఆంధ్రజ్యోతి): రోడ్డుప్రమాదంలో బికనెల్లి గ్రామానికి చెందిన బాలాజీ, యాదు మృతిచెందిన ఘటనలో సంబంధిత అధికారులపై కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు బోధన్ రూరల్ ఎస్ఐ మచ్చేందర్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. విద్యుత్ స్తంభాలు, బికనెల్లి గ్రామానికి ట్రాక్టర్‌పై తరలిస్తున్న క్రమంలో ట్రాలీ బోల్తా పడి బాలాజీ, యాదు మృతిచెందడంపై వారి కుటుంబసభ్యుల పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కాంట్రాక్టర్‌తోపాటు సంబంధిత అధికారులపై కేసునమోదు చేశామని జరిగిందని, కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పూర్తి విచారణ చేపడుతున్నారని రూరల్ ఎస్ఐ తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మర్‌ను ఢీకొట్టిన కారు

సాలూర, సెప్టెంబరు12 (ఆంధ్రజ్యోతి): సాలూర నాందేడ్ అంతర్రాష్ట్ర రహదారిపై కారు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను ఢీకొట్టిన ఘటన సాలూర శివారులో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. ఎడపల్లి నుంచి సాలూర హున్స మీదుగా బీర్కూర్ వెళ్లే క్రమంలో ఈ ప్రమాదం చోటు చేసుకుందని తెలిపారు. కారులో ఉన్నవారికి చిన్నపాటి గాయాలు అయినట్లు వెల్లడించారు. క్షతగాత్రులను బోధన్ ఆసుపత్రికి తరలించారు. ట్రాన్స్‌ఫార్మర్ కిందపడి రెండు విద్యుత్ స్తంభాలు విరిగి నేలకొరిగాయి. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. బోధన్, నాందేడ్ అంతర్రాష్ట్ర రోడ్డుపై సూచిక బోర్డులు లేకపోవడంతోనే ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

దుకాణానికి నిప్పుపెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు

భీమ్‌గల్‌రూరల్, సెప్టెంబరు12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బాబాపూర్ గ్రామంలో గురువారం అర్ధరాత్రి సదాసివ్ అనే వ్యక్తికి చెందిన కిరాణా దుకాణానికి గుర్తుతెలియని దుండుగులు నిప్పుపెట్టారు. దుకాణంలో మంటలు భారీగా రావడంతో చుట్టుపక్కల వారు గమనించి సదాసివ్‌కు సమాచారం అందించారు. ఆయన వచ్చి షెటర్ తెరిచి చూసే వరకు తీవ్ర నష్టం వాటిల్లింది. సదాసివ్ మాట్లాడుతూ దీనికి కారణం బాబాపూర్ గ్రామానికి చెందిన ఒక వ్యక్తిపై అనుమానం ఉందని, ఈ ఘటనపై భీమ్‌గల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై పోలీసులు వెంటనే విచారణ జరిపి, దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకొని, న్యాయం చేయాలని కోరారు.

మాక్లూర్ సొసైటీ తనిఖీ

మాక్లూర్, సెప్టెంబరు, 12(ఆంధ్రజ్యోతి): మాక్లూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని, మనగ్రోమోర్ సెంటర్‌ను శుక్రవారం జిల్లా వ్యవసాయాధికారి గోవింద్ తనిఖీ చేశారు. సొసైటీ కార్యాలయంలో యూరియా నిల్వలను, పీవోఎస్ మిషన్‌స్టాక్‌ను పరిశీలించారు. రైతులు పంటలకు మితిమీరి యూరియా వాడవద్దని, వాడితే చీడపీడలు పంటలకు ఆశించి నష్టాలు వస్తాయని సూచనలిచ్చారు.

రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు బాలికల ఎంపిక

మోర్తాడ్, సెప్టెంబరు12 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాల నుంచి నందిని, నవీన, స్వప్న రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శ్యాం తెలిపారు. ఈనెల 13, 14వరకు జనగాం జిల్లా బ్యాసర్‌గార్‌లో జరిగే 44వ తెలంగాణ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు నిజామాబాద్ జిల్లా జట్టుకు ఎంపికయ్యారని తెలిపారు. విద్యార్థులను హెచ్‌ఎం ప్రభాకర్, ఉపాధ్యాయులు అభినందించారు.

షాపూర్‌లో వైద్యశిబిరం

నందిపేట,సెప్టెంబరు, 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని షాపూర్‌లో శుక్రవారం ఆయూష్‌శాఖ ఆధ్వర్యంలో హోమియో వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో విద్యార్థులకు, స్త్రీలకు రోగనిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధులు, యోగాపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ జార్జిముల్లాగ్ శ్రీకాంత్, ప్రీతం, మండల వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్, వీడీసీ సభ్యులు తదితరులున్నారు.

సార్వజనిక్ దేవి ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా నంద్యాల శ్యామ్

బోధన్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): బోధన్ సార్వజనిక్ దేవి ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా నంద్యాల శ్యామ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని ఏకచక్రేశ్వర శివాలయంలో సార్వజనిక్ దేవి ఉత్సవ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో గ్రామపెద్దలు గుమ్ముల అశోక్‌రెడ్డి, రుద్ర సత్యనారాయణ, శంకర్ రెడ్డి, పూజారి లింగం, బెంజరి గంగారాం, హరికాంత్‌చారి, తదితరులున్నారు.

ప్రభుత్వ పాఠశాలకు ఆటల సామగ్రి అందజేత

బోధన్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కోసం ఆటల సామగ్రిని మాజీ సర్పంచ్ పల్లెంపాటి కృష్ణప్రసాద్ అందజేశారు. కార్యక్రమంలో బోధన్ ఎంఈవో నాగయ్య, రుద్ర ఫౌండేషన్ అధ్యక్షుడు పల్లెంపాటి నవీన్, ప్రధానోపాధ్యాయులు కార్తీక్, గ్రామపెద్దలున్నారు.

బదిలీపై వెళ్తున్న టీచర్లకు సన్మానం

డొంకేశ్వర్, సెప్టెంబరు12 (ఆంధ్రజ్యోతి): డొంకేశ్వర్ మండలంలోని వివిధ పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు శుక్రవారం డొంకేశ్వర్ ప్రభుత్వ పాఠశాలలో సన్మానించారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు రామ్‌రెడ్డి, నరేష్‌కుమార్, సాయిరెడ్డిలను సన్మానించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు చేసిన సేవలను కొనియాడారు. జిల్లా ఉత్తమ హెచ్‌ఎంగా అవార్డు పొందిన సురేష్ కుమార్‌ను సన్మానించారు. కార్యక్రమంలో టీఆర్టియు మండల అధ్యక్షుడు రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

క్విజ్ పోటీలతో విద్యార్థుల్లో సృజనాత్మకత

వేల్పూర్, సెప్టెంబరు12 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచేందుకు క్విజ్‌పోటీలు ఉపయోగపడతాయని ఎంఈవో రేణుక అన్నారు. శుక్రవారం వేల్పూర్ మండలంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఎంఆర్‌సీ కార్యాలయంలో క్విజ్‌పోటీలు నిర్వహించారు. క్విజ్‌పోటీలో గెలిచిన మోతె గ్రామ ఉన్నత పాఠశాలకు చెందిన ప్రభుకుమార్, పడిగెల పాఠ శాలకు చెందిన లిప్సికలకు ఎంఈవో రేణుక బహుతులను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ఎంఆర్‌పీలు సయ్యద్ బాషిద్, సునీల్‌కుమార్, హెచ్‌ఎం గణేష్, తదితరులున్నారు.

విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

భీమ్‌గల్‌రూరల్, సెప్టెంబరు12(ఆంధ్రజ్యోతి): మండలంలోని జాగిర్యాల్‌లో శుక్రవారం గ్రామానికి చెందిన యువకులు రాహుల్, సంగెం ప్రశాంత్, శ్రీకాంత్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రూ.25వేలు విలువ గల క్రీడా దుస్తువులు, క్రీడా మెటీరియల్ పంపిణీ చేశారు.

క్విజ్ పోటీలతో విద్యార్థుల్లో సృజనాత్మకత: ఎంఈవో

వేల్పూర్, సెప్టెంబరు12 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో సృజనా త్మకతను పెంచేందుకు క్విజ్ పోటీలు ఎంతో ఉపయోగపడతాయని ఎంఈవో రేణుక అన్నారు. శుక్రవారం వేల్పూర్ మండలంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఎంఆర్‌సీ కార్యాలయంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఎంఈవో రేణుక మాట్లాడుతూ విద్యార్థుల్లో నైపుణ్యం, సృజనాత్మకత పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. క్విజ్‌పోటీలలో గెలుపొందిన మోతె గ్రామ ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్ ప్రభుకుమార్, పడిగెల పాఠశాలకు చెందిన లిప్సికలకు ఎంఈవో రేణుక బహుతులను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ఎం ఆర్‌పీలు సయ్యద్ బాషిద్, సునీల్‌కుమార్, హెచ్‌ఎం వైద్య గణేష్, పీఆర్‌టీయూ మండల శాఖ అధ్యక్షుడు దేవనందం, ఉపాధ్యాయులున్నారు.

జిల్లా పరిషత్ విద్యార్థులకు క్విజ్ పోటీలు

మోస్రా: రాష్ట్రీయ ఆవిష్కార్ అభియాన్‌లో భాగంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం క్విజ్‌పోటీ నిర్వహించినట్లు ఎంఈవో నాగనాథ్ తెలిపారు. పోటీల్లో ఉన్నత పాఠశాలలో భాగంగా జిల్లా పరిషత్ పాఠశాల చింతకుంట విద్యార్థిని గంగోత్రి ప్రాథమిక పాఠశాలలో భాగంగా గోవూరు విద్యార్థులు మనోజ్, ప్రనిత్‌లు మొదటి బహుమతి సాధించారు.కార్యక్రమంలో మోస్రా కాంప్లెక్స్ హెచ్‌ఎం సాయిలు, చింతకుంట హెచ్‌ఎం మధుసూదన్, మోహన్, హరికృష్ణ ఉన్నారు.

'స్థానిక' ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

ఆర్మూర్, సెప్టెంబరు12 (ఆంధ్రజ్యోతి): రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోల్కం వేణు అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీజేపీ సేవాపక్ష కార్యక్రమాలపై శుక్రవారం నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు విగ్నేశ్వర్‌గౌడ్, ఓంకార్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు రోహిత్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజ్‌కుమార్, నాయకులు డీసీ ముత్తెన్న, సురాల చిన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆలూర్ ఎంపీఓగా రాజలింగంకు అదనపు బాధ్యతలు

ఆలూర్, సెప్టెంబరు12 (ఆంధ్రజ్యోతి): ఆలూర్ మండల పంచాయతీ అధికారిగా రాజలింగం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల కార్యాలయంలో ఎంపీడీవో గంగాధర్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది రాజలింగం శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో గంగాధర్, కార్యదర్శులు నవీన్, శేఖర్, దినేష్, నసీర్, కిషోర్, వందన, రాణాతరుణం, మండల సూపరింటెండ్ లక్ష్మీ, జూనియర్ అసిస్టెంట్ బాల గంగాధర్, కంప్యూటర్ ఆపరేటర్ కిరణ్, సంతోష్ పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

కమ్మర్‌పల్లి, సెప్టెంబరు12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బషీరాబాద్‌కు చెందిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎన్నికైన శ్రీనివాస్‌ను శుక్రవారం హైదరాబాద్ రవీంద్రభారతిలో లయన్స్‌క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ డిస్టిక్ గవర్నర్ అమర్‌నాథ్ చేతులమీదుగా శ్రీనివాస్ సన్మానించారు.

మహిళా సంఘానికి నిధులు మంజూరు

వేల్పూర్, సెప్టెంబరు12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పచ్చలనడ్కుడ గ్రామ దుర్గాదేవి మహిళా సంఘానికి రూ.4లక్షలు మంజూరైంది. ప్రొసీడింగ్ కాపీని మహిళా సంఘానికి ఐకేపీ ఏపీఎం మాణిక్యం, కాంగ్రెస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం మాణిక్యం, సీసీ రాజమణి, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు గుడాల మోహన్, జిల్లా కిసాన్‌కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు టక్కరి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

మెండోర , సెప్టెంబరు12(ఆంధ్రజ్యోతి): మండలంలో బుస్సాపూర్, పోచంపాడ్ గ్రామాల్లో పలు బాధిత కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా బుస్సాపూర్ గ్రామానికి చెందిన కోమన్‌పల్లి చిన్నయ్య (బ్రహ్మయ్య) తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే పోచంపాడ్ గ్రామానికి చెందిన అఖిల్ రోడ్డు ప్రమాదంలో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను, అదేగ్రామానికి చెందిన అరవింద్ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు నూతుల శ్రీనివాస్, రమేష్, నేముల శ్రీనివాస్, చందు, తదితరులున్నారు.

ముప్కాల్: మండలంలోని వెంచిర్యాల్ గ్రామానికి చెందిన శంకర్ సౌదీ అరేబియాలో గుండెపోటుతో మరణించగా ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ బాల్కొండ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్ పరామర్శించారు. మృతదేహాన్ని స్వదేశానికి తెచ్చేందుకు కృషి చేస్తానని కుటుంబానికి ధైర్యం చెప్పారు.

కోటగిరిలో భారీ వర్షం

కోటగిరి,సెప్టెంబరు12(ఆంధ్రజ్యోతి): కోటగిరి, పోతంగల్ మండలాల్లో శుక్రవారం భారీవర్షం కురిసింది. గురువారం రాత్రి ఓ మోస్తారు భారీ వర్షం కురియగా ఉదయం నుంచి సాయంత్రం వరకు వర్షం కురిసింది. భారీ వర్షాలకు రోడ్లన్నీ జలమయమయ్యాయి. నిజాంసాగర్ నీటిని విడుదలతో మంజీర నదికి వరద పెరిగింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.

విద్యార్థులకు టీఎంఎల్ ద్వారా బోధించాలి

ముప్కాల్ , సెప్టెంబరు12 (ఆంధ్రజ్యోతి): సృజనాత్మకత, ప్రతిభను వెలికి తీసి విద్యార్థులకు టీఎల్‌ఎం లను ఉపయోగించి విద్యార్థులకు బోధించాలని ఉపాధ్యాయులకు ఎంఈవో బట్టు రాజేశ్వర్ సూచించారు. శుక్రవారం బాల్కొండ మండలంలోని కిసాన్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన టీఎల్‌ఎంలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి, ఉపాధ్యాయులు రాజేశ్వర్, సాయి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సీసీఎల్ మంజూరు

వేల్పూర్, సెప్టెంబరు12 (ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలంలోని వివిధ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు ఐదు సీసీఎల్ మంజూరయ్యాయి. దానికి సంబంధించిన ప్రొసిడింగ్ కాపీని వేల్పూర్ ఎంఆర్‌సీలో ఎంఈవో రేణుక, పీఆర్‌టీయు అధ్యక్ష కార్యదర్శులు బోడా దేవనందం, సీవీ నర్సింహారావు ఉపాధ్యాయులకు అందజేశారు.

మృతుల కుటుంబాలకు రూ. 50లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

» ఆసుపత్రి ఎదుట బాధిత కుటుంబ సభ్యులు, వామపక్ష పార్టీ ధర్నా



ఆసుపత్రి ఎదుట వర్షంలో ధర్నా చేస్తున్న దృశ్యం

బోధన్, సెప్టెంబరు12 (ఆంధ్రజ్యోతి): రోడ్డుప్రమాదంలో మృతిచెందిన కార్మిక కుటుంబాలకు రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా, రెండెకరాల పొలం, ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని వామపక్ష పార్టీల నాయకులు, కుటుంబసభ్యులు డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలంటూ వామపక్షపార్టీల నాయకులు శుక్రవారం బోధన్ ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ధర్నా చేపట్టారు. వామపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ బోధన్‌లోని బికనెల్లి గ్రామంలో జీపీ కార్మికులుగా పనిచేస్తున్న బాలాజీ, యాదులు జీపీకి సంబంధం లేని కరెంట్ స్తంభాలను రాంపూర్ సబ్‌స్టేషన్ నుంచి బికనెల్లికు ట్రాక్టర్‌పైన తీసుకురావాలని గ్రామకార్యదర్శి పురమాయించగా స్తంభాలను ట్రాక్టర్‌లో వేసుకుని వెళ్లేటప్పుడు కల్దుర్కి, సిద్దాపూర్ గ్రామాల మధ్య ట్రాక్టర్ బోల్తా పడి ఇద్దరు కార్మికులు గురువారం అక్కడికక్కడే మృతిచెందారన్నారు. ఆసుపత్రిప్రాంగణంలోని పోస్టుమార్టం ఎదుటకార్మిక సంఘ నాయకులు, మృతుల కుటుంబ సభ్యులు భారీ ధర్నాచేపట్టారు. దీంతో తహసీల్దార్ విఠల్, డీఎల్‌పీవో నాగరాజు ఆసుపత్రికి చేరుకున్న అనంతరం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో చర్చలు జరిపారు. బాధిత కుటుంబాలకు ఇళ్లస్థలాలు ఇస్తామని, ఉద్యోగం కల్పిస్తామని సబ్‌కలెక్టర్ హామీఇచ్చారు. కార్యక్రమంలో వామపక్ష పార్టీ సంఘాల నాయకులు తదితరులున్నారు.

'ధర్నాను విజయవంతం చేయాలి'

బోధన్,సెప్టెంబరు12(ఆంధ్రజ్యోతి): చేయూత పింఛన్‌దారులకు ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 15న బోధన్ డివిజన్‌లోని అన్ని తహసీల్దార్ కార్యాయాల ఎదుట చేపట్టే మహాధర్నాను వికలాంగులు, చేయూత పింఛన్‌దారులు పాల్గొని విజయవంతం చేయాలని వీహెచ్‌పీఎస్ జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ కోరారు.

ఉత్తమ ఉపాధ్యాయుడిగా రాజశేఖర్

మోర్తాడ్, సెప్టెంబరు12 (ఆంధ్రజ్యోతి): జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన గాండ్ల రాజశేఖర్‌ను మోర్తాడ్‌లోని బాలికల ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, రవిందర్, శ్రీనివాస మూర్తి, ప్రవీణ్, శ్యాం, మూడు మండలాలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


దక్షిణేశ్వర్ సురేష్

తొలిరోజు మనదే

● సింగిల్స్‌లో దక్షిణేశ్వర్, సుమిత్ గెలుపు
● భారత్ 2-0 ● స్విట్జర్లాండ్‌తో డేవిస్ కప్

బీల్ (స్విట్జర్లాండ్): డేవిస్ కప్ వరల్డ్ గ్రూప్-1లో భాగంగా ఆతిథ్య స్విట్జర్లాండ్‌తో పోరులో తొలిరోజు భారత్‌దే పైచేయి అయింది. శుక్రవారం జరిగిన సింగిల్స్, రివర్స్ సింగిల్స్ మ్యాచుల్లో భారత ఆటగాళ్లు గెలవడంతో 2-0 ఆధిక్యం లభించింది. అయితే, ప్రధానంగా తొలిసారి డేవిస్ కప్ ఆడుతున్న తమిళనాడుకు చెందిన దక్షిణేశ్వర్ సురేష్ తనకంటే మెరుగైన ర్యాంకరైన ప్రత్యర్థిని ఓడించడం మొదటిరోజు ఆటలో విశేషం. తొలి సింగిల్స్‌లో 626వ ర్యాంకర్ దక్షిణేశ్వర్ 7-6 (5), 6-3తో 155వ ర్యాంకరైన జెరోమ్ కిమ్‌ను చిత్తు చేసి సంచలనం సృష్టించాడు. అనంతరం జరిగిన రివర్స్ సింగిల్స్‌లో అనుభవజ్ఞుడైన సుమిత్ నగల్ 6-3, 7-6(4)తో మార్క్ అండ్రియా హస్లెర్‌పై గెలిచి భారత్‌కు 2-0 ఆధిక్యాన్ని అందించాడు. ఇక, శనివారం జరిగే డబుల్స్ మ్యాచ్‌లో శ్రీరామ్ బాలాజీ/బొల్లిపల్లి రిత్విక్ చౌదరి జోడీ బరిలోకి దిగనుంది.

స్టార్లతో కళకళ

నేటినుంచి వరల్డ్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్
భారత ఆశలన్నీ నీరజ్‌పైనే


నీరజ్

స్టార్ నెట్‌వర్క్‌లో ప్రత్యక్ష ప్రసారం

నేటి భారత షెడ్యూల్
ఉ. 4 గం.: పురుషుల 35 కి.మీ. రేస్ వాక్-రాంబాబు, సందీప్; మహిళల 35 కి.మీ. రేస్‌వాక్-ప్రియాంక గోస్వామి
సా. 4.30: మహిళల 1500 మీ. హీట్-పూజ

టోక్యో: ఒలింపిక్స్ తర్వాత అథ్లెటిక్స్‌లో అత్యంత ప్రతిష్ఠాత్మకమైనది ప్రపంచ చాంపియన్‌షిప్స్. విశ్వవ్యాప్త ప్రఖ్యాత అథ్లెట్ల సత్తాకు పరీక్షగా నిలిచే ఈ చాంపియన్‌షిప్స్ శనివారం టోక్యోలో ప్రారంభం కానున్నాయి. ఈనెల 21 వరకు జరిగే పోటీలలో 200 జట్ల నుంచి 2000 మంది అథ్లెట్లు తలపడుతున్నారు. 49 విభాగాలలో మొత్తం 147 పతకాలకోసం హోరాహోరీ పోరు జరగనుంది. షెల్లీ ఆన్ ఫ్రేజర్ ప్రైస్, షకారీ రిచర్డ్‌సన్, నోవా లైల్స్, కిషానే థాంప్సన్, సిడ్నీ మెక్‌లాలిన్, అర్మాండ్ డుప్లాంటిస్, నీరజ్ చోప్రా వంటి మేటి అథ్లెట్లు ఫ్యాన్స్‌ను అలరించనున్నారు.

షెల్లీ ఘనంగా ముగిస్తుందా..?

ఈసారి వరల్డ్ చాంపియన్‌షిప్స్‌లో జమైకా స్ప్రింట్ దిగ్గజం, మహిళల 100 మీ. స్ప్రింట్ రారాణి షెల్లీ ఆన్ ఫ్రేజర్ ప్రైస్‌పై అందరి దృష్టి నిలిచింది. 38 ఏళ్ల స్టార్ ఈ పోటీల తర్వాత ట్రాక్ నుంచి రిటైర్ కానుంది. మూడు ఒలింపిక్, 10 ప్రపంచ చాంపియన్‌షిప్స్ స్వర్ణ పతకాల విజేత షెల్లీ టైటిల్‌తో ఘనమైన వీడ్కోలు తీసుకోవాలని భావిస్తోంది. అలాగే మహిళల 100, 200 మీ.లలో అమెరికన్ క్వీన్ షకారీ రిచర్డ్‌సన్ ప్రధాన ఆకర్షణ కానుంది. గత వరల్డ్ చాంపియన్‌షిప్స్‌లో నెగ్గిన 100 మీ. టైటిల్‌ను నిలబెట్టుకోవాలని రిచర్డ్‌సన్ పట్టుదలగా ఉంది. గాయాలతో సతమతమవుతున్న పురుషుల 100.మీ., 200 మీ.ల డిఫెండింగ్ చాంపియన్ నోవా లైల్స్ (అమెరికా) టైటిళ్లు నిలబెట్టుకుంటాడేమో చూడాలి. సీజన్‌లో అద్భుత ఫామ్‌లో ఉన్న జమైకా స్ప్రింటర్ కిషానే థామ్సన్..నోవాకు గట్టి పోటీ ఇవ్వనున్నాడు. బరిలో దిగిన ప్రతి టోర్నీలో రికార్డులు నమోదు చేస్తున్న పురుషుల పోల్‌వాల్ట్ మొనగాడు అర్మాండ్ డుప్లాంటిస్ టోక్యోలో నెలకొల్పే రికార్డుపై ఉత్కంఠ ఏర్పడింది. ఇంకా భారత స్టార్ నీరజ్ చోప్రా, మహిళల 400 మీ. హర్డిల్స్‌లో ప్రపంచ రికార్డు గ్రహీత సిడ్నీ మెక్‌లాలిన్ (అమెరికా), మహిళల 1500, 5వేల మీ.లలో కిప్‌యేగాన్ (కెన్యా) మెరుపులు చూసి తీరాల్సిందే.


డుప్లాంటిస్

టైటిల్‌పై నీరజ్ గురి

భారత్ ఆశలన్నీ సూపర్ స్టార్ నీరజ్ చోప్రాపైనే నిలిచాయి. 2023 బుడాపెస్ట్ ప్రపంచ చాంపియన్‌షిప్స్‌లో జావెలిన్ పసిడి పతకంతో చరిత్ర సృష్టించిన నీరజ్.. ఆ టైటిల్‌ను నిలబెట్టుకోడమే ధ్యేయంగా బరిలోకి దిగుతున్నాడు. అయితే పాకిస్థాన్‌కు చెందిన ఒలింపిక్ చాంపియన్ అర్షద్ నదీమ్, చెక్ త్రోయర్ జాకబ్ వాల్డేచ్‌ల నుంచి నీరజ్‌కు తీవ్రమైన పోటీ ఎదురుకానుంది. ఇక.మొత్తం 19 మంది అథ్లెట్ల భారత బృందం టోక్యోలో తలపడుతోంది. కానీ పతక ఆశలు మాత్రం నీరజ్‌పైనే నిలిచాయి. ఈనెల 17న జావెలిన్ ఈవెంట్ మొదలు కానుంది. భారత్ నుంచి అన్నూరాణి (మహిళల జావెలిన్), పారుల్ చౌధరి (3000మీ స్టీపుల్ చేజ్), మురళీ శ్రీశంకర్ (లాంగ్ జంప్), గుల్వీర్ సింగ్ (5000మీ.), ప్రవీణ్ చిత్రవేల్ (ట్రిపుల్ జంప్) కూడా బరిలో ఉన్నారు.

ఫైనల్‌కు జైస్మిన్

సెమీస్‌లో మీనాక్షి ● ప్రపంచ బాక్సింగ్


జైస్మిన్

లివర్‌పూల్ (ఇంగ్లండ్): ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్స్‌లో భారత బాక్సర్ జైస్మిన్ లంబోరియా ఫైనల్ చేరింది. మహిళల 57 కిలోల విభాగం సెమీస్‌లో జైస్మిన్ 5-0తో ఒమైలిన్ అల్కాలా (వెనెజులా)ను చిత్తుచేసి కనీసం రజతం ఖాయం చేసుకుంది. మరో అమ్మాయి మీనాక్షి హూడా సెమీస్ చేరడంతో భారత్ ఖాతాలో మరో పతకం ఖరారైంది. 48 కిలోల విభాగం క్వార్టర్‌ఫైనల్లో మీనాక్షి 5-0తో అలైస్ పంప్రే (ఇంగ్లండ్)ను ఓడించింది. ఇక..పురుషుల విభాగంలో భారత్ పోరు ముగిసింది. బరిలో మిగిలిన జాదుమని సింగ్ 50 కిలోల కేటగిరీ క్వార్టర్‌ఫైనల్లో సాంఝుర్ (కజకిస్థాన్) చేతిలో 0-4తో పరాజయం పాలయ్యాడు.

పాక్ శుభారంభం

ఒమన్‌పై ఘనవిజయం

ఆసియా కప్‌లో నేడు
బంగ్లాదేశ్ × శ్రీలంక
రాత్రి 8 నుంచి సోనీ నెట్‌వర్క్‌లో..


మహ్మద్ హరీస్ (66)

దుబాయ్: భారత్‌తో మ్యాచ్‌కు ముందు పాకిస్థాన్ జట్టు కూడా ఆత్మవిశ్వాసాన్ని పెంచుకుంది. ఆసియా కప్‌లో భాగంగా శుక్రవారం గ్రూప్ 'ఎ'లో ఒమన్‌తో జరిగిన మ్యాచ్‌లో 93 పరుగుల తేడాతో నెగ్గింది. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' మహ్మద్ హరీస్ (43 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సర్లతో 66) అర్ధసెంచరీతో ఆకట్టుకున్నాడు. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన పాక్ ఆరంభంలో తడబడినా.. చివరకు 20 ఓవర్లలో 7 వికెట్లకు 160 పరుగులు సాధించింది. ఓపెనర్ సహిబ్జాద ఫర్హాన్ (29), ఫఖర్ జమాన్ (23 నాటౌట్), మహ్మద్ నవాజ్ (19) పర్వాలేదనిపించారు. పేసర్ షా ఫైజల్, స్పిన్నర్ ఆమిర్ కలీమ్‌లకు మూడేసి వికెట్లు దక్కాయి. ఛేదనలో పాక్ బౌలర్ల ధాటికి ఒమన్ బ్యాటర్లు తేలిపోయారు. దీంతో ఆ జట్టు 16.4 ఓవర్లలో 67 పరుగులే చేసి చిత్తుగా ఓడింది. 10 పరుగుల వ్యవధిలోనే ఏడు వికెట్లు కోల్పోవడం గమనార్హం. హమ్మద్ మీర్జా (27) ఒక్కడే కాస్త పోరాడాడు. స్పిన్నర్లు సుఫియాన్, సయీమ్ అయూబ్‌లతో పాటు పేసర్ ఫహీమ్‌లకు రెండేసి వికెట్లు లభించాయి.

సంక్షిప్త స్కోర్లు

పాకిస్థాన్: 20 ఓవర్లలో 160/7 (మహ్మద్ హరీస్ 66, ఫర్హాన్ 29, ఫఖర్ 23; కలీమ్ 3/31, ఫైజల్ 3/34).
ఒమన్: 16.4 ఓవర్లలో 67 ఆలౌట్. (హమ్మద్ 27; ఫహీమ్ 2/6, సుఫియాన్ 2/7, సయీమ్ అయూబ్ 2/8).

సెమీస్‌లో సాత్విక్ జోడీ

● లక్ష్యసేన్ కూడా..
● హాంకాంగ్ ఓపెన్



హాంకాంగ్: భారత షట్లర్లు లక్ష్యసేన్, సాత్విక్ సాయిరాజ్/చిరాగ్ షెట్టి హాంకాంగ్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో టైటిల్ దిశగా దూసుకెళ్తున్నారు. సింగిల్స్‌లో లక్ష్యసేన్, డబుల్స్‌లో సాత్విక్ ద్వయం సెమీఫైనల్లో ప్రవేశించారు. ఇద్దరు భారత ఆటగాళ్ల మధ్య జరిగిన సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో లక్ష్య 21-16, 17-21, 21-13తో ఆయుష్ షెట్టిపై గెలుపొందాడు. గత మ్యాచ్‌లో 2024 ప్రపంచ చాంపియన్‌షిప్ రన్నరప్ కొడాయి నరౌకాకి షాకిచ్చి సంచలనం సృష్టించిన ఆయుష్.. లక్ష్యతో పోరులో మాత్రం తడబడ్డాడు. అయితే ఓడినా.. ఆయుష్ గెలుపు కోసం చివరిదాకా పోరాడిన తీరు ఆకట్టుకుంది. గంటా ఆరు నిమిషాల పాటు సాగిన హోరాహోరీ పోరులో తొలి గేమ్ ఓడినా, రెండో గేమ్‌లో లక్ష్యపై పైచేయి సాధించి మ్యాచ్ గెలిచేలా కనిపించాడు. కానీ, నిర్ణాయక మూడో గేమ్ ఆఖర్లో పలుమార్లు ఔట్ షాట్‌లు కొట్టి మ్యాచ్‌ను చేజార్చుకున్నాడు. ఫైనల్ బెర్త్ కోసం తైవాన్ షట్లర్, మూడో సీడ్ చో తిన్ చెన్‌తో లక్ష్య అమీతుమీ తేల్చుకోనున్నాడు. పురుషుల డబుల్స్ క్వార్టర్‌ఫైనల్స్‌లో 8వ సీడ్ సాత్విక్/చిరాగ్ జంట 21-14, 20-22, 21-16తో మలేసియా జోడీ ఆరిఫ్ జునైది/రాయ్ కింగ్ యాప్‌ను ఓడించింది. ఇటీవలే ప్రపంచ చాంపియన్‌షిప్‌లో కాంస్య పతకంతో సత్తా చాటిన సాత్విక్ ద్వయం సెమీఫైనల్లో తైవాన్ జోడీ చెన్ చెంగ్ కాన్/లిన్ బింగ్ వీతో తలపడనుంది.

గాథ పోరు ముగిసె..

● నెంబర్‌వన్ చేతిలో ఓటమి
● ఆర్చరీ ప్రపంచ చాంపియన్‌షిప్స్

గ్వాంగ్జు (దక్షిణ కొరియా): ఆర్చరీ ప్రపంచ చాంపియన్‌షిప్స్ రికర్వ్ విభాగంలో భారత్‌కు ఈసారీ నిరాశ తప్పలేదు. మహిళల రికర్వ్ వ్యక్తిగత విభాగంలో ప్రీక్వార్టర్స్ చేరి టైటిల్‌పై ఆశలు రేపిన 15 ఏళ్ల గాథ ఖడాకే పోరాటం ముగిసింది. ప్రపంచ నెంబర్‌వన్, పారిస్ ఒలింపిక్స్‌లో మూడు స్వర్ణాల విజేత లిమ్ షియోన్ (కొరియా)తో జరిగిన పోరులో గాథ 0-6తో ఓటమిపాలైంది. ప్రపంచ చాంపియన్‌షిప్స్ రికర్వ్ విభాగంలో భారత్ చివరిసారిగా 2019లో పురుషుల జట్టు రజతం నెగ్గింది. కాగా, ఈసారి టోర్నీలో కాంపౌండ్ ఈవెంట్‌లో పురుషుల జట్టు స్వర్ణం, మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో జ్యోతి సురేఖ/రిషభ్ జోడీ రజతం నెగ్గిన సంగతి తెలిసిందే.

యష్, రజత్ శతకాలు

● సెంట్రల్ జోన్ 384/5 ● 'సౌత్'తో దులీప్ ట్రోఫీ ఫైనల్

బెంగళూరు: దులీప్ ట్రోఫీ ఫైనల్లో సెంట్రల్ జోన్ రెండో రోజే పట్టు బిగించింది. యష్ రాథోడ్ (137 బ్యాటింగ్), కెప్టెన్ రజత్ పటీదార్ (101) శతకాల సహాయంతో.. శుక్రవారం ఆట ముగిసే సమయానికి సెంట్రల్ జోన్ తొలి ఇన్నింగ్స్‌లో 384/5 స్కోరు సాధించింది. ప్రస్తుతం జట్టు 235 పరుగుల భారీ ఆధిక్యంలో నిలిచింది. ఓపెనర్ మలేవర్ (53) హాఫ్ సెంచరీ చేయగా, క్రీజులో యష్‌తో పాటు సారాంశ్ (47 బ్యాటింగ్) ఉన్నాడు. లెఫ్టామ్ పేసర్ గుర్జపనీత్‌కు మూడు వికెట్లు దక్కాయి. సౌత్ జోన్ తొలి ఇన్నింగ్స్‌లో 149 పరుగులకు కుప్పకూలిన విషయం తెలిసిందే.

బెంగళూరు హ్యాట్రిక్

జైపూర్: ప్రొ. కబడ్డీ లీగ్‌లో బెంగళూరు బుల్స్ జోరు ప్రదర్శిస్తూ వరుసగా మూడో విజయం సాధించింది. శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో 28-23తో జైపూర్ పింక్ పాంథర్స్‌ను ఓడించింది. దీపక్ శంకర్ మరో 'హై ఫైవ్'తో అదరగొట్టగా, రైడర్ అలీరెజా 8 పాయింట్లతో సత్తా చాటాడు. జైపూర్‌లో నితిన్ కుమార్ (8) ఒక్కడే రాణించాడు. మరో మ్యాచ్‌లో తమిళ్ తలైవాస్ 46-36తో బెంగాల్ వారియర్స్‌ను చిత్తు చేసింది.

ఇక దయచేయండి!



విరుష్కతో కివీస్ హోటల్ సిబ్బంది

న్యూఢిల్లీ: విరాట్ కోహ్లీ, అనుష్క జోడీని వెళ్లిపోవాలని న్యూజిలాండ్‌లోని ఓ హోటల్ సిబ్బంది కోరిన ఉదంతాన్ని టీమిండియా బ్యాటర్ జెమీమా రోడ్రిగ్స్ వెల్లడించింది. గతంలో భారత పురుషులు, మహిళల జట్లు ఒకే సమయంలో కివీస్‌లో పర్యటించాయి. ఇరు జట్లూ ఒకే హోటల్‌లో బస చేశాయి. ఈక్రమంలో బ్యాటింగ్‌కు సంబంధించి సలహాలు ఇవ్వాలని స్మృతి మంధాన, జెమీమా..విరాట్‌ను కోరారు. దాంతో అదే హోటల్‌లోని కేఫ్‌కు రావాలని విరాట్ వారికి సూచించాడు. అప్పటికే కోహ్లీ, అనుష్క జోడీ అక్కడ ఉంది. దాదాపు నాలుగు గంటలపాటు విరాట్, మంధాన, జెమీమాతోపాటు అనుష్క మాట్లాడుకున్నారట. తొలి అరగంట క్రికెట్ విషయాలపై చర్చించగా.. ఆపై సాధారణ జీవితానికి సంబంధించిన మాటల్లోకి జారుకున్నట్టు జెమీమా వెల్లడించింది. అప్పటికే రాత్రి 11.30 కావడంతో కేఫ్ సిబ్బంది వచ్చి విరాట్, అనుష్కను అక్కడ నుంచి వెళ్లిపోవాలని సూచించినట్టు రోడ్రిగ్స్ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించింది.

ఐపీఓ మార్కెట్లో సంస్కరణలు

● కనీస పబ్లిక్ షేర్ హోల్డింగ్‌పై కంపెనీలకు ఊరట
● 10 ఏళ్ల వరకు గడువు పెంపు
● సెబీ చైర్మన్ పాండే



ముంబై : దేశ క్యాపిటల్ మార్కెట్లో మరిన్ని సంస్కరణలకు మార్కెట్ నియంత్రణ మండలి సెబీ శ్రీకారం చుట్టింది. శుక్రవారం చైర్మన్ తుహిన్ కాంత పాండే అధ్యక్షతన జరిగిన బోర్డు సమావేశంలో సెబీ దీనికి సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో భాగంగా పెద్దమొత్తంలో మార్కెట్ క్యాపిటలైజేషన్ ఉన్న కంపెనీలకు పబ్లిక్ ఇష్యూ (ఐపీఓ)ల జారీలో మరింత వెసులుబాటు కల్పించాలని సెబీ నిర్ణయించింది. రూ.50,000 కోట్ల నుంచి రూ.లక్ష కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ ఉన్న కంపెనీలు తమ ఈక్విటీలో 25 శాతం కనీస పబ్లిక్ షేర్‌హోల్డింగ్ (ఎంపీఎస్) కలిగి ఉండాలన్న గడువును ప్రస్తుత మూడేళ్ల నుంచి ఐదేళ్లకు పొడిగించారు. కంపెనీలు ఈ మొత్తాన్ని ఒకేసారి కాకుండా ముందు కనీసం 8 శాతం ఈక్విటీ షేర్లను జారీ చేసి, ఆ తర్వాత మిగతా 17 శాతం ఈక్విటీ షేర్లను దశలవారీగా ఐపీఓల ద్వారా విక్రయించేందుకు అనుమతిస్తారు. రూ.లక్ష కోట్ల నుంచి రూ.5 లక్షల కోట్ల మార్కెట్ క్యాప్ ఉన్న కంపెనీలు ఐదేళ్లలో జారీ చేయాల్సిన ఎంపీఎస్ ఈక్విటీ షేర్ల పరిమితినీ సెబీ సవరించింది. ప్రస్తుతం ఈ కంపెనీలు ఇందుకోసం ముందుగా 5 శాతం ఈక్విటీని ఎంపీఎస్‌గా జారీ చేయాలి. దీన్ని 2.75 శాతానికి కుదించాలని సెబీ నిర్ణయించింది. ఇక రూ.5 లక్షల కోట్ల కంటే ఎక్కువ మార్కెట్ క్యాప్ ఉన్న కంపెనీలు 25 శాతం ఎంపీఎస్‌కి చేరాల్సిన గడువునీ ప్రస్తుత ఐదేళ్ల నుంచి పదేళ్లకు పెంచారు. ఇందుకోసం ఈ కంపెనీలు ముందు తమ ఈక్విటీలో 2.5 శాతం షేర్లను ఐపీఓ ద్వారా జారీ చేస్తే సరిపోతుంది. మిగతా 22.5 శాతం ఈక్విటీ షేర్లను మార్కెట్ పరిస్థితులను బట్టి పదేళ్లలో జారీ చేస్తే సరిపోతుంది.

పెద్ద కంపెనీలకు ఊరట: సెబీ తాజా నిర్ణయం త్వరలో పబ్లిక్ ఇష్యూకి వచ్చే రిలయన్స్ జియో, ఎన్ఎస్ఈలకు మేలు చేస్తుందని భావిస్తున్నారు. సెబీ నిబంధనలకు అనుగుణంగా ఒకేసారి పెద్ద మొత్తంలో ఐపీఓలు జారీ చేస్తే.. ఆ ఇష్యూలను భరించే శక్తి మార్కెట్‌కు లేకపోవడంతో పాటు సెకండరీ మార్కెట్ కూడా తీవ్ర ఆటుపోట్లకు లోనవుతోంది. నిర్ణీత గడువులోనే దశల వారీగా ఈ వాటా విక్రయించేందుకు అనుమతించాలని కంపెనీలు ఎప్పటి నుంచో కోరుతున్నాయి. సెబీ ఎట్టకేలకు శుక్రవారం దీనికి ఆమోదం తెలిపింది.

రిటైల్ మదుపరులకు ఊరట: ప్రస్తుతం రూ.5,000 కోట్లకు మించిన ఐపీఓ ఇష్యూల్లో రూ.2 లక్షల లోపు పెట్టుబడితో దరఖాస్తు చేసే రిటైల్ మదుపరులకు 35 శాతం షేర్లు కేటాయిస్తున్నారు. దీన్ని 25 శాతానికి కుదించాలని సంస్థాగత మదుపరుల నుంచి ఒత్తిడి వచ్చింది. అయినా ఈ వాటాను యథాతథంగా 35 శాతం వద్దే కొనసాగించాలని నిర్ణయించినట్టు సెబీ చైర్మన్ పాండే చెప్పారు. క్వాలిఫైడ్ ఇనిస్టిట్యూషనల్ బయ్యర్స్ (క్యూఐబీ)కు కేటాయించే 50 శాతం వాటానూ అలాగే కొనసాగించాలని సెబీ నిర్ణయించింది.

ఎఫ్‌పీఐల పెట్టుబడులకు సింగిల్ విండో: భారత స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెట్టే విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్ల (ఎఫ్‌పీఐ)కు సింగిల్ విండో విధానాన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. దీని ద్వారా తక్కువ రిస్క్ కలిగిన ఎఫ్‌పీఐల పెట్టుబడులను ఆకర్షించవచ్చని భావిస్తోంది. ఇందుకోసం ప్రత్యేకంగా సింగిల్ విండో ఆటోమేటిక్ అండ్ జనరలైజ్డ్ యాక్సెస్ ఫర్ ట్రస్టెడ్ ఫారిన్ ఇన్వెస్టర్స్ (స్వాగత్-ఎఫ్ఐ) పేరుతో కొత్త ముసాయిదాను రూపొందించింది. కాగా దేశంలో ప్రతి నెలా 100 ఎఫ్‌పీఐలు నమోదవుతూ వస్తున్నాయని సెబీ తెలిపింది. ఏడాది క్రితం 10,500 ఎఫ్‌పీఐలు నమోదై ఉండగా ప్రస్తుతం ఈ సంఖ్య 12,000 దాటిందని పేర్కొంది.

ఇతర ప్రధాన నిర్ణయాలు

● రూ.250 కోట్లకు మించిన ఐపీఓల్లో యాంకర్ ఇన్వెస్టర్ల వాటా 10% నుంచి 15 శాతానికి పెంపు
● రూ.250 కోట్ల కంటే తక్కువ ఉండే ఐపీఓల్లో మదుపు చేసే యాంకర్ ఇన్వెస్టర్ల సంఖ్య 5 నుంచి 15 మధ్య ఉండాలి
● నియమిత మదుపరులకు సేవలు అందించే ఏఐఎఫ్‌లకు ఊరట
● రీట్స్, ఇన్విట్స్.. ఈక్విటీ పెట్టుబడులుగా వర్గీకరణ
● ప్రతి స్టాక్ ఎక్స్ఛేంజీలో ఇద్దరు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ల నియామకం

బిజినెస్

అపోలో హాస్పిటల్స్ చేతికి అపోలో హెల్త్

● ఐఎఫ్‌సీ నుంచి 31 శాతం వాటా కొనుగోలు
● డీల్ విలువ రూ.1,254 కోట్లు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): అపోలో హెల్త్ అండ్ లైఫ్‌స్టైల్ లిమిటెడ్ (ఏహెచ్ఎల్ఎల్) పూర్తి స్థాయిలో అపోలో హాస్పిటల్స్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ (ఏహెచ్ఈఎల్) అనుబంధ సంస్థ కానుంది. ఇందుకోసం ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఎఫ్‌సీ) చేతిలో ఉన్న 31 శాతం వాటాను ఏహెచ్ఈఎల్ రూ.1,254.07 కోట్లకు కొనుగోలు చేయనుంది. శుక్రవారం జరిగిన సమావేశంలో ఏహెచ్ఈఎల్ డైరెక్టర్ల బోర్డు ఈ షేర్ల కొనుగోలు ఒప్పందానికి ఆమోదం తెలిపింది. దీంతో ఏహెచ్ఎల్ఎల్ ఈక్విటీలో ఏహెచ్ఈఎల్ వాటా 99.42 శాతానికి చేరుతుంది. మిగతా 0.58 శాతం షేర్లు ఈ-సాప్స్ కింద ఉద్యోగుల వద్ద ఉంటాయి. ఏహెచ్ఎల్ఎల్ కార్యకాపాలపై పూర్తి నియంత్రణ, యాజమాన్యం కోసం ఐఎఫ్‌సీ నుంచి ఈ వాటాలను కొనుగోలు చేస్తున్నట్టు ఏహెచ్ఈఎల్ రెగ్యులేటరీ సంస్థలకు తెలిపింది. దీనివల్ల ఏహెచ్ఎల్ఎల్ నిర్వహణ సామర్థ్యం మరింత మెరుగుపడడంతో పాటు, ఆ సంస్థ వ్యాధి నిర్ధారణ సేవలను ఏహెచ్ఈఎల్‌తో పూర్తి స్థాయిలో అనుసంధానించేందుకు వీలవుతుందని పేర్కొంది. ఈ చర్య అపోలో గ్రూప్ సమగ్ర ఆరోగ్య సేవలకు మరింత విలువ జోడిస్తుందని అపోలో హాస్పిటల్స్ ఎంటర్‌ప్రైజెస్ ఎండీ సునీతా రెడ్డి తెలిపారు. ఏహెచ్ఎల్ఎల్‌పై పూర్తి పట్టు ద్వారా ఆ కంపెనీకి చెందిన ప్రాథమిక ఆరోగ్య, వ్యాధి నిర్ధారణ సేవలు, మహిళల ఆరోగ్యం, డెంటల్, డయాలసిస్, అంబులెన్స్ సేవలను మరింత ముందుకు తీసుకు వెళతామని ఏహెచ్ఈఎల్ జాయింట్ ఎండీ సంగీతా రెడ్డి తెలిపారు.

గురుగ్రామ్‌లో క్యాన్సర్ కేర్ సెంటర్: గురుగ్రామ్‌లో రూ.573 కోట్ల పెట్టుబడితో అదనంగా సమగ్ర క్యాన్సర్ కేర్ సెంటర్ ఏర్పాటు చేసేందుకూ ఏహెచ్ఈఎల్ బోర్డు ఆమోదం తెలిపింది. ఈ కేంద్రం ద్వారా ఏటా అదనంగా 350 రోగులకు వైద్య సేవలు అందించవచ్చు. 2029 మార్చి నాటికి ఈ కేంద్రం ఏర్పాటు పూర్తవుతుంది.

మళ్లీ ధరలు సుర్..

ఆగస్టు ద్రవ్యోల్బణం 2.07%

న్యూఢిల్లీ: ద్రవ్యోల్బణం మరోసారి ఊర్ధ్వముఖ చలనం ప్రారంభించింది. కూరగాయలు, మాంసం, చేపలు, గుడ్ల ధరలు పెరగడంతో ఆగస్టు నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం 2.07 శాతానికి చేరింది. ద్రవ్యోల్బణం జూలైలో 1.61%, గత ఏడాది ఆగస్టులో (-) 0.69% ఉంది. 9 నెలల పాటు వరుసగా తగ్గుతూ వచ్చిన వినియోగదారుల ధరల సూచీ ఆగస్టులో తొలిసారి ఎగువకు కదిలింది. అయితే ఆర్‌బీఐకి ప్రభుత్వం నిర్దేశించిన కట్టడి పరిధి 4% (2 శాతం ఎగువకు లేదా దిగువకు సద్దుబాటుతో)లోపే ఉంది. ఆగస్టు నెలలో ద్రవ్యోల్బణం గ్రామీణ ప్రాంతాల్లో 1.18% నుంచి 1.69 శాతానికి, పట్టణ ప్రాంతాల్లో 2.1% నుంచి 2.47 శాతానికి పెరిగింది. రాష్ట్రాల వారీగా చూస్తే కేరళలో గరిష్ఠంగా9.04% ఉండగా అసోమ్‌లో కనిష్ఠంగా -0.66% ఉంది. ఆహార, ఇంధన విభాగాలు మినహా ఇతర విభాగాల్లో ద్రవ్యోల్బణం 4.3 శాతంగా ఉంది.

మార్కెట్లలో కొనసాగిన ర్యాలీ


ఇటు ఈక్విటీలు, అటు బులియన్ పరుగులు

ముంబై: అమెరికన్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గిస్తుందన్న ఆశలతో పాటు ఇన్ఫోసిస్ ప్రకటించిన భారీ బైబ్యాక్ ఉత్తేజంతో శుక్రవారం కూడా ఈక్విటీ మార్కెట్లో ర్యాలీ కొనసాగింది. వరుసగా సెన్సెక్స్ ఐదో రోజు, నిఫ్టీ ఎనిమిదో రోజు లాభాల్లో ముగిశాయి. ఇంట్రాడేలో 444.12 పాయింట్ల లాభంతో 81,992.85 పాయింట్లను తాకిన సెన్సెక్స్ చివరికి 355.97 పాయింట్ల లాభంతో 81,904.70 వద్ద ముగిసింది. నిఫ్టీ 108.50 పాయింట్ల లాభంతో 25,114 వద్ద ముగిసింది. వారం మొత్తంలో సెన్సెక్స్ 1193.94 పాయింట్లు, నిఫ్టీ 373 పాయింట్లు లాభపడ్డాయి. వరుసగా 8 సెషన్లలో నిఫ్టీ 534 పాయింట్లు లాభపడింది.

బంగారం, వెండి భగభగ


బులియన్ మార్కెట్లో బంగారం, వెండి ధరల ర్యాలీ కూడా అప్రతిహతంగా కొనసాగుతోంది. ఢిల్లీ మార్కెట్లో 99.9% స్వచ్ఛత గల 10 గ్రాముల బంగారం ధర రూ.700 పెరిగి మరో జీవితకాల గరిష్ఠ స్థాయి రూ.1,13,800 వద్ద ముగిసింది. 99.5% స్వచ్ఛత గల బంగారం ధర సైతం రూ.700 పెరిగి రూ.1,13,300 వద్ద స్థిరపడింది. రెండు రోజుల నష్టాలకు తెర దించిన వెండి ధర బలమైన పునరుజ్జీవం సాధించింది. కిలో వెండి రూ.4,000 పెరిగి జీవితకాల గరిష్ఠ స్థాయి రూ.1,32,000 వద్ద స్థిరపడింది.

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)



13వ తేదీ			
హైదరాబాద్	535	విజయవాడ	550
వరంగల్	537	గోదావరి	545
చిత్తూరు	563	విశాఖపట్నం	555
		డజను గుడ్లు రూ. 72	

ఫామ్‌గేట్ ధర — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్	121	విజయవాడ	140
వరంగల్	121	గుంటూరు	132
కరీంనగర్	121	ఒంగోలు	132
మహబూబ్‌నగర్	121	చిత్తూరు	118
కర్నూలు	121	నెల్లూరు	123
విశాఖపట్నం	144	అనంతపురం	123
గోదావరి	140		

బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)



	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	1,11,280 ▲	1,02,000 ▲	1,41,000 ▲
విజయవాడ	1,13,150 ▲	1,07,000 ▲	1,31,800 ▲
విశాఖపట్నం	1,13,040 ▲	1,00,540 ▼	1,42,000 ▲
రాజమండ్రి	1,11,270 ▲	1,02,000 ▲	1,28,300 ▲
ప్రొద్దుటూరు	1,13,200 ▼	1,04,140 ▼	1,31,600 ▲
ముంబై	1,09,707 ▲	1,00,492 ▲	1,28,008 ▲


● ఐటీసీ ఆశీర్వాద్ మసాలా..నేచురల్ స్టార్ నానితో 'దమ్ము మీదే.. స్టార్ మీరే' ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఆంధ్ర, తెలంగాణ వాసుల అభిరుచులకు అనుగుణంగా దమ్మార్ ఫుడ్, సినిమా పేరుతో ఈ క్యాంపెయిన్‌ను మహిళల కోసం ప్రత్యేకంగా రూపొందించింది. ఇందులో భాగంగా వంటల పోటీలో గెలిచిన మహిళలతో నాని సినిమా థియేటర్ ప్రకటనలో కనిపించనున్నారు.

● హెల్త్‌కేర్ టెక్నాలజీ సంస్థ ఫుజిఫిల్మ్ ఇండియా.. నిజామాబాద్‌లో తన అడ్వాన్స్‌డ్ ఏఎంయుఎల్ఈటీ ఇన్నోవాలిటీ ఫుల్ ఫీల్డ్ డిజిటల్ మమ్మోగ్రఫీ (ఎఫ్ఎఫ్‌డీఎం) సిస్టమ్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. విశ్వమ్ డయాగ్నోస్టిక్స్ సెంటర్‌లో ఈ సిస్టమ్‌ను ఏర్పాటు చేసింది. బ్రెస్ట్ క్యాన్సర్ డయాగ్నోసిస్‌లో ఈ మమ్మోగ్రఫీ కీలకంగా ఉండనుంది.

● టాటా ఈవీ.. మార్కెట్లోకి సరికొత్త నెక్సాన్ ఈవీ విడుదల చేసింది. ఏడీఎస్ సేఫ్టీ టెక్‌తో దీన్ని తీసుకువచ్చింది. దీంతో పాటు కొన్ని కొత్త ఫీచర్లను పొందుపరిచింది. ఎంపవర్డ్ ప్లస్ ఏ45, ఏ45 డార్క్, ఏ 45 రెడ్ డార్క్ వేరియంట్లలో అందుబాటులో ఉండనున్న ఈ నెక్సాన్ ఈవీ ధరలు వరుసగా రూ.17.29 లక్షలు, రూ.17.49 లక్షలు, రూ.17.49 లక్షలు (ఎక్స్‌షోరూమ్)గా ఉన్నాయి.

హైదరాబాద్ మార్కెట్లోకి విన్‌ఫాస్ట్

వీఎఫ్6, వీఎఫ్7 ఎలక్ట్రిక్ కార్లు విడుదల



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): వియత్నాం కేంద్రంగా ఉన్న విన్‌గ్రూప్ జేఎస్‌సీ ఎలక్ట్రిక్ వాహన సంస్థ విన్‌ఫాస్ట్ ఇండియా.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మార్కెట్లలోకి అడుగు పెట్టింది. ఇందులో భాగంగా హైదరాబాద్‌లో తొలి షోరూమ్‌ను ప్రారంభించింది. శుక్రవారం నాడిక్కడ కంపెనీ డిప్యూటీ సీఈఓ అరుణోదయ్ దాస్.. గచ్చిబౌలి, బేగంపేటల్లో నానేష్ ఆటోమోటివ్స్ ఏర్పాటు చేసిన షోరూమ్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మార్కెట్లోకి విన్‌ఫాస్ట్ ప్రీమియం ఎలక్ట్రిక్ కార్లు వీఎఫ్6, వీఎఫ్7 విడుదల చేశారు. వినియోగదారుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని 10 ఏళ్ల బ్యాటరీ వారంటీతో ఈ కార్లను తీసుకు వచ్చినట్లు ఆయన చెప్పారు. కాగా, వీఎఫ్6 ప్రారంభ ధర రూ.16.49 లక్షలు, వీఎఫ్7 ప్రారంభ ధర రూ.20.89 (ఎక్స్‌షోరూమ్)గా నిర్ణయించినట్లు దాస్ తెలిపారు. ఈ ఏడాది చివరి నాటికి దేశవ్యాప్తంగా 27కి పైగా నగరాల్లో 35 డీలర్‌షిప్స్, 26 వర్క్‌షాప్స్‌ను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. కాగా హైదరాబాద్ మార్కెట్లో ఇప్పటికే 150కి పైగా కార్లకు బుకింగ్స్ వచ్చాయని, ఈ నెల 22 నుంచి వీటి డెలివరీలను ప్రారంభించనున్నట్లు నానేష్ ఆటో డైరెక్టర్ అక్షయ్ జైన్ తెలిపారు.

ఉపాధ్యాయులు మెళకువలు నేర్చుకోవాలి

భిక్కనూరు, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): విద్యాభివృద్ధిలో మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు మెళకువలు నేర్చుకోవాలని భిక్కనూరు మండల విద్యాధికారి రాజ్‌గంగారెడ్డి, పెద్దమల్లారెడ్డి పాఠశాల హెచ్ఎం ప్రసూన అన్నారు. భిక్కనూరు మండలంలోని పెద్దమల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న భిక్కనూరు, బీబీపేట, దోమకొండ మండలాలకు చెందిన ఉపాధ్యాయుల శిక్షణ కొనసాగుతుంది. శిక్షణలో భాగంగా శుక్రవారం జీవశాస్త్రంపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా బోధించడానికి కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ ప్రవంతి, సీఆర్పీ ఈశ్వర్, ఆయా మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'విద్యుత్ వినియోగదారులు సహకరించాలి'

భిక్కనూరు, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): నిరంతరం ప్రజల సేవకై పనిచేస్తున్న విద్యుత్ అధికారులకు, సిబ్బందికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఎన్‌పీడీసీఎల్ నిజామాబాద్ సీజీఆర్ఎఫ్ అధికారులు ఎరుకల నారాయణ, సలంద్ర రామకృష్ణ, లకావత్ కిషన్, రాజాగౌడ్ అన్నారు. శుక్రవారం భిక్కనూరు మండలకేంద్రంలోని రైతువేదికలో భిక్కనూరు, దోమకొండ, బీబీపేట, రాజంపేట మండలాల విద్యుత్ వినియోగదారులు ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వినియోగదారుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ.. విద్యుత్ వినియోగదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరిస్తామన్నారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు కృషిచేస్తామని చెప్పారు. గృహాలకు, వ్యవసాయానికి అందించే ఎలాంటి విద్యుత్ సమస్యలున్నా నేరుగా లేదా ఈ మెయిల్, వాట్సప్ ద్వారా సీజీఆర్ఎఫ్‌కు ఫిర్యాదు చేయవచ్చని చెప్పారు. కార్యక్రమంలో ఏఈ బాలాజీ, సంకీర్త్, బాల్‌రాజు, మాణిక్యం, అంజనేయులు, వేణు, లక్ష్మణ్, ఆయామండలాల విద్యుత్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గాంధారి మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్



గాంధారి, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ గాంధారి మండలాధ్యక్షుడిగా మండలంలోని సీతాయిపల్లి గ్రామానికి చెందిన సింగసాని శ్రీనివాస్‌ను నియమించినట్లు పార్టీ నాయకులు శుక్రవారం తెలిపారు. నూతనంగా నియమితులైన శ్రీనివాస్ మాట్లాడుతూ.. తనపై నమ్మకముంచి పార్టీ మండలాధ్యక్షుడిగా నియమించిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావుకు రుణపడి ఉంటానన్నారు. పార్టీ అభివృద్ధి కోసం ప్రతి కార్యకర్తను, నాయకులను కలుపుకొని ముందుకెళ్తానని అన్నారు.

పంటపొలాల్లో ఇసుకమేటల తొలగింపు

లింగంపేట, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట పొలాల్లో ఇసుకమేటలు వేశాయి. కాగా శుక్రవారం ఉపాధి హామీ పథకంలో వాటి తొలగింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈనెల 4న సీఎం రేవంత్‌రెడ్డి మండంలోని బూరిగిద్ద తండాలో ఇసుకమేటలకు గురైన పంట పొలాలను పరిశీలించి వారికి న్యాయం చేస్తామని చెప్పారు. అందులో భాగంగా తాండాకు చెందిన రైతులు సబావత్ రవీందర్, దేగావత్ లక్ష్మి, కోడూరు అంటోనిలకు చెందిన పంట పొలాల్లోని ఇసుక మేటలను తొలగించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, ఎంపీడీవో నరేష్, ఏపీవో నరెందర్, ఈసీ రాజులతో పాటు రైతులు ఉన్నారు.



ఇసుక మేటలు తొలగిస్తున్న ఉపాధిహామీ సిబ్బంది



యూరియా పంపిణీ చేస్తున్న దృశ్యం

బందోబస్తు మధ్య యూరియా పంపిణీ

తాడ్వాయి, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): మండలంలో రైతులకు సరిపడా యూరియా లేకపోవడంతో రైతులకు తిప్పలు తప్పడం లేదు. శుక్రవారం మండల కేంద్రంలోని సొసైటీ వద్ద పోలీసు బందోబస్తు మధ్య యూరియాను పంపిణీ చేశారు. అరకొరక యూరియా వస్తుండడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. యూరియా వస్తుందని తెలియడంతో రైతులు బారులు తీరారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. రైతులకు సరిపడా యూరియా పంపిణీ చేయాలని మండల రైతులు అంటున్నారు.

బీసీ రిజర్వేషన్ విజయోత్సవ బహిరంగ సభ వాయిదా

(3వ పేజీ తరువాయి)

ప్రభుత్వంలో ఎలాంటి లోపాలు లేకుండా కోర్టు ఆదేశాల మేరకు నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలనే లక్ష్యంతో నోటిఫికేషన్లు వేసి నియామకాలు చేపడుతున్నారన్నారు. సోషల్ మీడియాను అడ్డం పెట్టుకొని బీఆర్ఎస్ కాంగ్రెస్‌పై విష ప్రచారం చేస్తుందన్నారు. కాంగ్రెస్ సోషల్ మీడియాను సోషల్ సర్వీస్ చేసే విధంగా వినియోగించుకుంటుందన్నారు. నిజం అనేది నిలుకడగా తెలుస్తోంది. అబద్ధాలు అనేది పునాదుల మీద దుష్ప్రచారం చేస్తుందన్నారు. నిరుద్యోగులకు వంద శాతం న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సంవత్సరంనరలోనే 70వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్‌కు విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై మాట్లాడే హక్కు బీఆర్ఎస్‌కు, కేటీఆర్‌కు లేదని మంత్రి అన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేల డీఎన్ఏ ఏది అని కేటీఆర్ అన్న వ్యాఖ్యలపై మంత్రి విమర్శించారు. ఎమ్మెల్యేల డీఎన్ఏపై కేటీఆర్ మాట్లాడడం సిగ్గు చేటు అన్నారు. గతంలో బీఆర్ఎస్‌లో చేరిన ఎమ్మెల్యేలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలపై మొదటగా సమాధానం చెప్పాలి ఆ తర్వాతే కాంగ్రెస్‌లో చేరిన వారిపై మాట్లాడాలన్నారు. ఆయా నియోజకవర్గాల్లో అభివృద్ధి కోసమే కొందరు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ వైపు వచ్చారన్నారు. బీఆర్ఎస్‌కు బీసీలపై మాట్లాడే అర్హత లేదు పదేళ్ల అధికారంలో ఉండి బీఆర్ఎస్ బీసీలకు ఒరగబెట్టింది ఏమి లేదు. రిజర్వేషన్ 50 శాతం దాటవద్దని సుప్రీంకోర్టులో ఉంది. కానీ వాటిని దాటించి కూడా ఆ నాటి తెలుగు బిడ్డ ప్రధాని పీవీ నర్సింహారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం తమిళనాడులో 50 శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగిందన్నారు. ఈ రోజు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉంది. రిజర్వేషన్లను కేంద్రం అడ్డుకుంటున్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు బీసీ రిజర్వేషన్ల కోసం పాటు పడుతుందన్నారు. కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నందున ఒత్తిడి తెచ్చేందుకు కాంగ్రెస్ కామారెడ్డిలో బీసీ బహిరంగ సభను పెడుతుందన్నారు. ఏ రాష్ట్రంలో కూడా బీసీల రిజర్వేషన్ 50 శాతం దాటొద్దని ఏ చట్టంలో లేదన్నారు. అయితే అసెంబ్లీలో రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు తీసుకువచ్చింది. ఈ బిల్లుకు బీఆర్ఎస్ ఆమోదం తెలుపకుండా కాంగ్రెస్‌పై దుమ్మెత్తిపోస్తున్నారని మండిపడ్డారు. కేంద్రంపై ఒత్తిడి తేవాల్సిన బీఆర్ఎస్ ఎందుకు మౌనంగా ఉంటుందోనని మండిపడ్డారు. బీసీలకు రిజర్వేషన్ కల్పించడంలో కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంది కబట్టే బిల్లు తీసుకువచ్చాం అని అన్నారు.

యూరియా పంపిణీలో ప్రభుత్వం విఫలం

భిక్కనూరు, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): యూరియా పంపిణీలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ హన్మంత్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఆయన భిక్కనూరులో మాట్లాడుతూ.. రైతులు యూరియా దొరకక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఒక్క బస్తా యూరియా కోసం సొసైటీల ఎదుట పెద్దఎత్తున క్యూ కట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. గత బీఆర్ఎస్ పాలనలో యూరియా పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతో ఈ యూరియా సమస్య తలెత్తుతుందని మండిపడ్డారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతులకు కావాల్సినంత యూరియా సరఫరా చేసి అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలపై ఏకలవ్య పాఠశాలలో అవగాహన

గాంధారి, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): గాంధారి మండలకేంద్రంలోని ఏకలవ్య మోడల్ పాఠశాలలో శుక్రవారం మాదక ద్రవాలు, షీ టీం, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులకు పోలీసుశాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై అంజనేయులు, ప్రవీణ్ మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాలకు అలవాటు పడి విద్యార్థులు జీవితాలను నాశనం చేసుకోవద్దని, యువతీ, యువకులు తల్లిదండ్రుల, గురువుల మాటను విని బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. బాల్యవివాహాలు, మహిళలు, చిన్న పిల్లలపై లైంగిక దాడులు, తదితర వాటిపై 1930 లేదా 100కు కాల్ చేయాలన్నారు. విద్యార్థి దశలో సోషల్ మీడియా పట్ల జాగ్రత్త వహించాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది ప్రభాకర్, సాయిలు, విద్యార్థులు పాల్గొన్నారు.



గాంధారిలో మాట్లాడుతున్న ఎస్ఐ అంజనేయులు

విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు : డీఎస్పీ

రామారెడ్డి, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో పోలీసులు అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కామారెడ్డి డీఎస్పీ బి. చైతన్య రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రామారెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కామారెడ్డి ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు విధులను సక్రమంగా నిర్వహించి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని వివరించారు. పోలీస్ స్టేషన్‌లో రికార్డు ఫైళ్లను, పనితీరును చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. రామారెడ్డి ఎస్సై లావణ్య, ఏఎస్సైలు హెడ్ కానిస్టేబుల్స్, తదితరులు పాల్గొన్నారు.

సరస్వతి దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు

కామారెడ్డి రూరల్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి మండలం అడ్లూర్ గ్రామ శివారులోని ఇల్చిపూర్ శ్రీ సరస్వతి దేవి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి కుంకుమార్చనలు, హారతి వంటి పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు దత్తాద్రి పంతులు, ఆలయ కమిటీ సభ్యులు సిద్దాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'చెరువు కట్ట పునర్నిర్మాణ పనులకు ఏర్పాట్లు'

ఎల్లారెడ్డి రూరల్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఎల్లారెడ్డి మండల పరిధిలోని తిమ్మాపూర్ శివారులో గల పెద్దచెరువు కట తెగిపోవడంతో పునర్నిర్మాణ పనులకు ఏర్పాట్లు చేస్తున్నట్లు డీఈ వెంకటేశ్వర్లు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరదల వలన తెగిపోయిన చెరువు కట్టను ఎల్లప్పుడూ పరిశీలిస్తూ అప్రమత్తంగా ఉన్నామని, మరమ్మతుల కోసం నిధులు మంజూరయ్యాయన్నారు. పనులు సజావుగా సాగేందుకు వాతావరణం అనుకూలించకుండా నిత్యం వర్షాలు కురుస్తున్నప్పటికీ తక్షణమే మరమ్మతులు చేసేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నేటి నుండి పనులను మరింత వేగవంతం చేస్తామని, రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు. పంటలను కాపాడటానికి చేయాల్సిన పనులను సిద్ధం చేస్తున్నామని అన్నారు. నీటి పారుదల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

అటల్ టింకరింగ్ ల్యాబ్ పరిశీలన

భిక్కనూరు, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్(ఏటీఎల్)ను శుక్రవారం యూనిసెఫ్, విజ్ఞాన్ ఆశ్రమ్ బృందం సభ్యులు ఉదయ, ధవన్, సుశ్మిత, పవన్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ల్యాబ్‌ల పనితీరు, ఉపాధ్యాయుల, విద్యార్థుల వినియోగం, తదితర సమాచారాన్ని సేకరించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం శ్రీనాథ్ మాట్లాడుతూ.. బృంద సభ్యులు రెండు రోజుల పాటు పాఠశాలలోని ఏటీఎల్ పనితీరు పరిశీలించనున్నట్లు తెలిపారు. అనంతరం రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరాంరెడ్డి, ఏటీఎల్ ఇంచార్జి రాజు, సైన్స్ ఉపాధ్యాయురాలు సరిత, బృంద సభ్యులు పాల్గొన్నారు.

మహిళా సంఘాల సభ్యులకు రుణాలు

భిక్కనూరు, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మించుకుంటున్న మహిళా సంఘాల సభ్యులకు రుణాలు ఇవ్వనున్నట్లు ఐకేపీ ఫైనాన్స్ డీపీఎం రాజయ్య తెలిపారు. శుక్రవారం భిక్కనూరు మండల సమాఖ్య కార్యాలయాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. మహిళా సంఘాలలో సభ్యులుగా ఉన్నవారు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకుంటే వారికి ఆర్థికంగా ఇబ్బందులు తలెత్తకుండా రుణాలు అందజేస్తున్నామని తెలిపారు. మండలంలో ఇప్పటివరకు 95 మందికి దాదాపు రూ.1.18కోట్లు ఐకేపీ ద్వారా అందించామన్నారు. ఏపీఎం సాయిలు, సిబ్బంది పాల్గొన్నారు.

రాజంపేటలో కొనసాగుతున్న వైద్య శిబిరాలు

రాజంపేట,సెప్టెంబరు12(ఆంధ్రజ్యోతి): రాజంపేట మండల కేంద్రంతో పాటు తలమడ్ల గ్రామంలో శుక్రవారం వైద్యశిబిరాలు నిర్వహించినట్లు ఎంపీడీఓ బాలక్రిష్ణ, మండల వైద్యాధికారి విజయమహాలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజంపేట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించామని చెప్పారు. గ్రామాలలో ప్రజలకు, వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్యం అందించడం జరిగిందని తెలిపారు. అవసరమైన వారికి మందులు పంపిణీచేశామని, జ్వరాలతో బాధపడుతున్న వారికి రక్తపరీక్షలు చేస్తున్నామని తెలిపారు. వర్షాకాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ప్రజలు జాగ్రత్తలు వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ రఘురాం, డాక్టర్ సంగీత, సూపర్ వైజర్ మహమ్మద్ మంజూర్, గంగామణి, జీపీ సెక్రటరీ అశోక్‌కుమార్, హెచ్ఆర్‌జీకేర్ సుధాకర్, క్లస్టర్ లింక్ వర్కర్ శ్వేత, లావణ్య, ఏఎన్ఎం చందబీబీ, నాగలక్ష్మీ, రజిత, చంద్రకళ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

కరడ్‌పల్లిలో హెల్త్ క్యాంప్

తాడ్వాయి, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కరడ్‌పల్లి గ్రామంలో వైద్యాధికారులు శుక్రవారం హెల్త్‌క్యాంప్ నిర్వహించారు. గ్రామంలో సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్న నేపథ్యంలో ఈ శిబిరం ఏర్పాటుచేసినట్లు వైద్యాధికారులు అన్నారు. ఇందులో భాగంగా బీపీ, షుగర్, టెస్టులను కూడా చేసి అవసరమైనవారికి ఉచితంగా మందులు అందించినట్లు తెలిపారు. ఇందులో ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, ఆయా గ్రామ కార్యదర్శులు గ్రామస్తులు ఉన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

బాన్సువాడ రూరల్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): బాన్సువాడ మండలంలోని కోనాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను శుక్రవారం మండల ప్రత్యేక అధికారి, డీఈవో రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని లబ్దిదారులకు సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భరత్, నాయంకులురాజేశ్వర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

కామారెడ్డి

ప్రియ 70- గాటి
ప్రియ 35- మదరాసి
దర్శన్- బాగి - 4

బాన్సువాడ

మహేశ్వరి ఘాటీ
వెంకటేశ్వర మదరాసి

చికెన్ ధరలు

రకం	సుగుణ	వెన్‌కాబ్
లైవ్	రూ.160	రూ.170
స్కిన్	రూ.200	రూ.210
స్కిన్‌లెస్	రూ. 220	రూ.230

రెండు గ్రామాల్లో యూరియా పంపిణీ

దోమకొండ, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని గొట్టిముక్కుల, సంగమేశ్వర్ గ్రామాల్లో శుక్రవారం సీఈవో బాల్‌రెడ్డి శుక్రవారం యూరియా పంపిణీ చేశారు. బుధవారం రైతులకు పంపిణీ చేసిన టోకెన్‌లకు సంబంధించిన బస్తాలను గురువారం పంపిణీ చేయాల్సి ఉండగా యూరియా లోడ్‌తో వస్తున్న లారీ పొందుర్తి వద్ద గొర్రెలతో పాటు కాపరిని ఢీకొనడంతో ఆ రోజు దోమకొండకు చేరుకోలేదు. దీంతో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ గురువారం జిల్లా అధికారులతో మాట్లాడి యూరియాను ఆయా గ్రామాలకు తెప్పించారు. సీఈవో బాల్‌రెడ్డి టోకెన్‌ల ద్వారా రైతులకు అందజేశారు. గొట్టిముక్కులలో 220, సంగమేశ్వర్‌లో 220 బస్తాలను పంపిణీ చేశారు. రైతులకు కావాలసినంత యూరియా తెప్పిస్తామని, ఆందోళన చెందొద్దని ఏవో మణిదీపిక అన్నారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గులు

ఎల్లారెడ్డి రూరల్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి మండలం అన్నాసాగర్ గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శుక్రవారం ముగ్గు పోసినట్లు చేసినట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి సలీం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులందరికీ ఇళ్లు నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అన్నాసాగర్ గ్రామంలో లబ్దిదారులు చేపట్టిన నిర్మాణ పనులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని, నేడు మరో ఇంటికి మార్కౌట్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గురుప్రతాప్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రామగౌడ్, మల్లయ్య, సంజీవులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నైపుణ్యశిక్షణ

బిచ్కుంద, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ఐక్యూఏసీ, ప్లేస్మెంట్ సెల్ సంయుక్తంగా ప్రోష్మైండ్స్ స్కిల్ కెటలెస్ట్ సంస్థ ఉద్యోగ నైపుణ్యశిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారని ప్రిన్సిపాల్ అశోక్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల్లో ఆత్మన్యూనత భావం, స్కిల్స్‌పై అవగాహన లేమితో పోటీ ప్రపంచంలో రాణించలేకపోతున్నారన్నారు. వాటిని అధిగమించేందుకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో రిసోర్స్‌పర్సన్ గంగాధర్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ రమేష్‌బాబు, ప్లేస్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ అశోక్‌రావు, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

కోతకు గురైన రోడ్డుకు మరమ్మతులు

దోమకొండ, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దోమకొండ- గొట్టిముక్కుల రోడ్డు కోతకు గురైంది. కాగా ఆ పనులను శుక్రవారం జేసీబీలతో ప్రారంభించారు. దోమకొండ నుంచి గొట్టిముక్కుల వరకు సుమారు కిలోమీటర్ దూరం వరకు కోతకు గురై ప్రమాదకరంగా మారింది. వాహనదారులకు ఇబ్బందులు కలుగుతుండటంతో సంబంధిత అధికారులు ప్రయాణ ఇబ్బందులు పరిష్కరించేలా చర్యలు చేపట్టారు.

'విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి'

తాడ్వాయి, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మోటివేషనల్ స్పీకర్, మాజీ సర్పంచ్ బండారి సంజీవులు అన్నారు. మండలంలోని దేమికలాన్, కరడ్పల్లి, కన్కల్ గ్రామాలలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఇంపాక్ట్ సంస్థ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు డ్రగ్స్, గంజాయి మత్తు పదార్థాలు వంటి చెడు అలవాట్ల బారిన పడకుండా ఉండాలని సూచించారు. మంచి స్నేహితులను ఎంపిక చేసుకోవాలని, తల్లిదండ్రుల పేరు కాపాడాలని, గురువుల ఆజ్ఞలను ఎప్పటికప్పుడు తప్పకుండా పాటించాలని సూచించారు. 150 మంది విద్యార్థులు, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

(3వ పేజీ తరువాయి)

కామారెడ్డి పట్టణంలో భారీ వర్షాలకు వచ్చిన వరదల్లో సహాయ చర్యల్లో మంత్రి సీతక్క, నేను స్వయంగా పాల్గొన్నామని, బాధిత కుటుంబాల్లో ఎప్పటికప్పుడూ భరోసా నింపామని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అనేక మంది వరదల్లో చిక్కుకుంటే సహాయక బృందాలు, పోలీసుల సహకారంతో వారిని రక్షించామని కామారెడ్డి ఎమ్మెల్యే చేసిన వాఖ్యలు అర్థరహితమని అన్నారు. రేవంత్‌రెడ్డి అగ్రవర్ణాలకు చెందినవాడైనా బీసీలకు రిజర్వేషన్ కల్పించడం గొప్ప విషయమన్నారు. రానున్న స్థానిక సంస్థల్లో కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకి విజయం చేకూర్చేలా కష్టపడాలని ఆయన సూచించారు.

వర్షం కారణంగా బీసీ బహిరంగ సభ వాయిదా

మాచారెడ్డి: బీసీ డిక్లరేషన్ అమలు చేస్తూ కామారెడ్డిలో ఈ నెల 15న నిర్వహించ తలపెట్టిన బీసీ బహిరంగ సభ భారీ వర్షాల కారణంగా వాయిదా వేయడం జరిగిందని, రెండు మూడు రోజుల్లో నిర్వహించేలా కృషిచేయడం జరుగుతుందని ఈ సభకు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క అన్నారు. మాచారెడ్డి మండలకేంద్రంలో ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీతో కలిసి మండల కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కామారెడ్డి పట్టణంలో ఎప్పుడూ నిర్వహించిన బీసీ బహిరంగ సభను విజయవంతం చేయాలని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు అనుకూలించక పోయినా ముందుకు వెళ్తున్నామన్నారు.

అంబులెన్స్‌లో మహిళ ప్రసవం



పెద్దకొడప్‌గల్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): కాటేపల్లి తండాకు చెందిన సరితకు పెద్దకొడప్‌గల్ అంబులెన్స్ సిబ్బంది పురుడుపోశారు. సరిత నిండు గర్భిణి కాగా గురువారం రాత్రి సమయంలో పురిటినొప్పులతో బాధపడుతుందని ప్రసవానికి తీ సుకెళ్లేందుకు గాను కుటుంబీకులు 108కు సమాచారం అందించారు. దీంతో పెద్దకొడప్‌గల్ మండలానికి చెందిన అంబులెన్స్ సిబ్బంది తండాకు చేరుకుని సరితను పిట్లం ఆసుపత్రికి తరలించారు. అక్కడ సరితను పరీక్షించిన వైద్య సిబ్బంది రక్తం తక్కువగా ఉందని బాన్సువాడ ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించడంతో అక్కడి నుంచి బాన్సువాడకు తరలిస్తుండగా రాంపూర్ గ్రామం వద్ద పురిటినొప్పులు అధికం కావడంతో 108 అంబులెన్స్‌లోనే ప్రసవించారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

బీర్కూర్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మం డల కేంద్రంలోని మహాత్మా జ్యోతి బాపూలే పాఠశాలలో, జూనియర్ కళాశాలలో శుక్రవారం ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 350కి పైగా విద్యార్థులకు వైద్యపరీక్షలు చేశారు. అవసరం ఉన్న వారికి ఉచితంగా మం దులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గిరీష్‌చ సీహెచ్‌వో రవీందర్, వైద్య సిబ్బంది సునీత, మౌనిక, పద్మ పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన గ్రామ పరిపాలనాధికారులు

పెద్ద కొడప్‌గల్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): పెద్దకొడప్‌గల్ మండలంలోని ఆయా గ్రామాలకు గాను గ్రామ పరిపాలనాధికారులకు ప్రభుత్వం నియామక పత్రాలు అందించగా వారు బాధ్యతలు స్వీకరించారు. శ్రావణ్ కుమార్ (పెద్ద కొడప్‌గల్), సాయిలు (అంజనీ), వెంకటేశం (వడ్లం), సుధాకర్ (కాస్లాబాద్), లక్ష్మయ్య (బాబల్‌గాం); దేవయ్య (విఠల్‌వాడీ), రాములు (కాటేపల్లి), సంతోష్ (చిన్న తక్కడ్‌పల్లి), మహేందర్ (పోచారం), శ్రీకాంత్ (శివ్వాపూర్) బాధ్యతలు చేపట్టారు.

భక్తిశ్రద్ధలతో మిలాద్ ఉన్ నబీ

నాగిరెడ్డిపేట, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా మిలాద్ ఉన్ నబీ ఉత్సవాన్ని మండల కేంద్రంలో ముస్లింలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని ముస్లింలు నాగిరెడ్డిపేట, గోపాల్‌పేట్ మసీదుల్లోప్రార్థనలు చేశారు. మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు.

జుక్కల్ సభకు హాజరు కావాలని సీతక్కకు ఆహ్వానం

పెద్దకొడప్‌గల్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): జుక్కల్ మండల కేంద్రంలో ఈ నెల 21న లంబాడ పోరాట హక్కుల సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఛలో జుక్కల్ సభకు హాజరు కావాలని కోరుతూ ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులు శుక్రవారం హైదరాబాద్‌లో మంత్రి సీతక్కకు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రావణ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి రాజకీయ ప్రముఖులతో పాటు, ఆధ్యాత్మిక గురువులు హాజరవుతున్నందున నియోజక వర్గంలోని గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవం తం చేయాలని పిలుపునిచ్చారు.

వచ్చింది గోరంత - కావల్సింది కొండంత

పెద్దకొడప్‌గల్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని సహకార సంఘానికి శుక్రవారం యూరియా రావడంతో మం డలంలోని ఆయా గ్రామాలకు చెందిన రైతన్నలు భారీగా తరలివ చ్చారు. మండలంలో ఒకే సహకార సంఘం ఉండగా 18 గ్రామాలు ఉంటాయి. ఇందులో పెద్ద కొడప్‌గల్‌కు అనుబంధంగా 13 గ్రామాలుండగా గురువారం సాయంత్రం లారీలో 222 సంచులు యూరియా వచ్చింది. దీంతో ఉదయాన్నే వివిధ గ్రామాలకు చెందిన రైతన్నలు యూరియా కోసం ఉదయం నుంచే వరుసలో చెప్పులు ఉంచి నిలబడ్డారు.

17న జాతీయ జెండా ఎగురవేయాలి

బాన్సువాడటౌన్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ విమోచనా దినోత్సవం సందర్భంగ జాతీయ జెండా ఎగురవేయాలని బీజేపీ పట్టణాధ్యక్షుడు కోనాల గంగారెడ్డి పిలుపునాచ్చారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సెప్టెంబరు 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలని, దేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినోత్సవం రోజున అయ్యప్ప ఆలయంలో పూజలు నిర్వహించడబతాయని,ఆ రోజున రక్తదాన శిబిరం నిర్వహిస్తామన్నారు.


ఎల్లారెడ్డి ఎంవైఎఫ్ మండల అధ్యక్షుడిగా భాగేష్

ఎల్లారెడ్డి, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): మండల మదన్ మోహన్ యూత్ ఫోర్సు అధ్యక్షుడిగా బాగేష్‌ను శుక్రవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సంతోష్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నట్లు తెలిపారు. బాగేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఎంవైఎఫ్ బాధ్యత అప్పగించినందుకు తన వంతు పార్టీ బలోపేతం కొరకు ఎల్లవేళల కృషి చేస్తానని తెలిపారు. మండల అధ్యక్షుడు సాయిబాబా, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి, సాయిబాబా, ఎన్ఎస్‌ఈఐ మండలాధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

బీర్కూర్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలం దృష్ట్యా వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ మండల ప్రత్యేకాధికారి అనిల్ కుమార్ అన్నారు. శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా బీర్కూర్‌లో ఆయన అధికారులతో కలిసి ఆయా కాలనీల్లో పర్యటించారు.

మురుగు కాలువను శుభ్రం చేయించిన అధికారులు




కార్మికులతో మురికి కాలువ శుభ్రం చేయిస్తున్న ఎంపీడీవో

పెద్దకొడప్‌గల్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో మురికి కాలువలను పారిశుధ్య సిబ్బంది శుభ్రం చేయకపోవడంతో కాలనీ వాసి శుభ్రం చేసుకున్నారన్న కథనం శుక్రవారం ప్రచురితం కావడంతో స్పందించిన ఎంపీడీవో లక్ష్మీకాంత్ రెడ్డి కాలనీకి వెళ్లి పంచాయితీ కార్మికులతో మురికి కాలువను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో పారిశుధ్య కార్మికుల కొరత ఉండటంతో కాస్త ఇబ్బందికరంగా మారిందని, ఇక నుంచి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండ చర్యలు తీసుకుంటామన్నారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

తిమ్మాపూర్ చెరువు కట్ట పనులను

రెండు రోజుల్లో ప్రారంభిస్తాం



తిమ్మాపూర్ చెరువు కట్టను పరిశీలిస్తున్న ఇరిగేషన్ డీఈ వెంకటేశ్వర్లు

ఎల్లారెడ్డి, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన వర్షాలకు తెగిపోయిన తిమ్మాపూర్ చెరువు కట్ట మరమ్మతు పనులను రెండు రోజుల్లో ప్రారంభిస్తామని నీటిపారుదల శాఖ డీఈ వెంకటేశ్వర్లు తెలిపారు. సమస్యపై గురువారం ఆంధ్రజ్యోతి దినపత్రికలో తెగిన చెరువు కట్టకు రైతులు మరమ్మతులు అనే కథనానికి నేటి పారుదల శాఖ అధికారులు స్పందించారు. మరమ్మతులు చేసుకున్న రైతులతో మాట్లాడారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కట్ట పునరుద్ధరణ పనులను ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. తాత్కాలిక మరమ్మతులకు రూ.9 లక్షలు మంజూరయ్యాయన్నారు. తక్షణ మరమ్మతులు చేసేందుకు గుత్తేదారులకు పనులు అప్పగిస్తున్నట్లు చెప్పా రు. ఇసుక బస్తాలతో వరద ఉధృతిని తట్టుకునేలా పునరుద్ధరిస్తామన్నారు.

పంట నష్టం లెక్క తేలింది

(3వ పేజీ తరువాయి)

నష్టం వాటిల్లింది. దీంతో రైతన్నలను కోలుకోలేని దెబ్బతీసింది. వరద నీటిలోనే రోజుల తరబడి పంట నీట మునిగిపోవడంతో మురిగిపోయి కూలిపోయింది. మరికొన్నిచోట్ల వరద ఉధృతికి కొట్టుకుపోయింది. కొన్ని పంట పొలాల్లోకి భారీగా ఇసుక మేటలు వెలిశాయి. దీంతో ఈ పంటలు దేనికి పనికిరాకుండా పోయినట్లు అధికారులు గుర్తించారు. జిల్లా వ్యాప్తంగా 24,473 ఎకరాలలో పంటలకు నష్టం వాటిల్లింది. అయితే ప్రభుత్వం ఎకరాన రూ.10 వేల నష్టపరిహారం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ లెక్కన జిల్లాకు బాధిత రైతులకు పరిహారం చెల్లించేందుకు రూ.25.97 కోట్లు నష్టపరిహారం నిధులు కావాల్సి ఉంటుందని సంబంధిత శాఖ అధికారులు చెబుతున్నారు.